


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 24 జనవరి 2026 పేజీలు 15

## పేదల సొంత ఇల్లు..

# ఎన్‌బీటీ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్

**రూ. 10 కోట్లతో సర్వ హంగులతో నిర్మాణం.. ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం సాకారమైంది. బంజారాహిల్స్ డివిజన్ ఎన్‌బీటీ నగర్?లో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక +ం2 మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్?ను జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. వసంత పంచమి శుభ సందర్భంగా జరిగిన ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..."హైదరాబాద్ వంటి ఖరీదైన ప్రాంతంలో పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఇంతటి సువిశాలమైన భవనాన్ని నిర్మించడం హర్షణీయం. ఎన్నో అడ్డంకులను అధిగమించి ఈ ప్రాజెక్టును పూర్తి చేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కృషి అభినందనీయం.

మిగతా 2లో

అనారోగ్యానికి గురవుతున్న వారికి

# సీపీఆర్ ఒక ఆశా కిరణం

**ఎమ్మెల్యే నవీన్ యాదవ్**




ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. ఆకస్మికంగా అనారోగ్యం పాలవుతున్న వారికి అక్కడ ఉన్న వారు ఎవ్వరైనా సీపీఆర్ చేయగల్గితే వారి ప్రాణాలు నిలబడే అవకాశం ఉంటుంది, నేటి యువత ఆ దిశగా అడుగులు వేయాలని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తన పేరుతో స్థాపించిన కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పీపుల్ ప్లాజాలో ఏర్పాటు చేసిన సీపీఆర్ శిక్షణ ఉద్యమం ప్రారంభోత్సవంలో టీపీసీసీ అధ్యక్ష్యులు మహేష్ కుమార్ గౌడ్ కలిసి నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి నవీన్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు లక్షల మందికి సీపీఆర్ శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ ఉద్యమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విజయలక్ష్మి వారి టీం అభినందనీయులు. ఇటువంటి ప్రజా ఉపయోగ కార్యక్రమంలో ఎక్కువ శాతం యువత పాలుపంచుకుంటారని ఆశిస్తున్నానని తెలియజేస్తు పూర్తి సహకారం ఉంటుందని నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు.

# హైటెక్స్‌లో ఏసిటెక్ హైదరాబాద్ 2026 ఎక్స్‌పో ప్రారంభం

## పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి ప్రతినిధి జనవరి 23 (ప్రజా గొంతుక) : మాదాపూర్ డివిజన్ పరిధిలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్?లో నిర్వహిస్తున్న ౹ాజజు ౹జుజఎ హైదరాబాద్ 2026 ఎక్స్?పో కార్యక్రమంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ' 'తెలంగాణ రైజింగ్ 2047" (Telangana Rising 2047) విజన్?లో భాగంగా, ల(3ల) ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించడానికి పచ్చని మరియు తెలివైన (+తీవవఅవతీ ఖఅస ాఎుతీవతీ) నగరాలను నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రాంతీయ రింగ్ రోడ్డు (Regional Ring Road) అభివృద్ధిపై ప్రభుత్వం

మిగతా 2లో



# హైటెక్స్‌లో ఏసిటెక్ హైదరాబాద్ 2026 ఎక్స్‌పో ప్రారంభం




**మొదటి పేజీ తరువాయి :** ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి వివరించారు. ఈ ఎక్స్?పో జనవరి 23 నుండి 25 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్?లో నిర్వహించబడుతుండగా, నిర్మాణం, ఇంటీరియర్స్ ఇంజనీరింగ్ రంగాల్లోని అత్యాధునిక ఆవిష్కరణలు, నూతన ఉత్పత్తుల ప్రారంభాలు, ఆధునిక సాంకేతికతను ప్రదర్శించబడుతున్నాయని చెప్పారు. ఆర్కిటెక్చర్, నిర్మాణం, ఇంజనీరింగ్, నిర్మాణ సామగ్రి మరియు ఇంటీరియర్స్ రంగాలకు చెందిన పరిశ్రమ నాయకులతో నెట్?వర్కింగ్, జ్ఞాన భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశాలు జరగడం ఎంతో ప్రోత్సాహకరమైన తెలిపారు. భవన నిర్మాణం డిజైన్ రంగాల్లోని నిపుణులకు ఇది ఒక ముఖ్యమైన వేదికగా మారిందని పేర్కొన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అన్ని ఉత్పత్తులు సేవలు ఒకే వేదికపై అందుబాటులో ఉండటం చాలా గొప్ప విషయమని, రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ అగ్రభాగాన దూసుకెళ్తోందని మంత్రి స్పష్టం చేశారు.

# విజయవంతంగా ముగిసిన శిక్షణ కార్యక్రమం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ టి-హబ్?లో "నెక్స్ట్?జెన్ ఏఐ గ్రోత్ ఫర్ ప్రాప్?టెక్ ఢ రియల్ ఎస్టేట్". వారి శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది స్వతంత్ర ఛానల్ పార్ట్?నర్లు పాల్గొన్నారు. ఏఐ ఆధారిత సేల్స్, మార్కెటింగ్ ద్వారా లీడ్స్ పెంపు, కస్టమర్ ట్రస్ట్ బిల్డింగ్, సైట్ విజిట్ కన్వర్షన్ వంటి అంశాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించారు. డాక్యుమెంటేషన్ క్లారిటీ, అప్రూవల్స్ వెరిఫికేషన్, ఖర్చు విభజన వివరాలు చూపించే "ప్రూఫ్--ప్రెజెన్స్--ప్రాసెస్" ఫ్రేమ్?వర్క్?ను ప్రత్యేకంగా పరిచయం చేశారు. ఏఐ టూల్స్ సహాయంతో రీల్స్ స్క్రిప్ట్స్, పోస్టర్ కంటెంట్, అడ్స్ కాపీ, ఫాలో-అప్ మెసేజెస్ వేగంగా తయారు చేసే విధానాలను డెమోగా చూపించారు. ఈ కార్యక్రమానికి లీడ్ ట్రైనర్?గా నికీలు గుండా శిక్షణ అందించారు. ఈ ఈవెంట్?కు శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీ డెవలపర్స్ ఛైర్మన్ ఢ డైరెక్టర్ కసర్ల మహేందర్ రెడ్డి నేతృత్వంలో మద్దతు అందింది. అలాగే డైరెక్టర్ గుర్రం రఘుమా రెడ్డి తో పాటు సంస్థ టీమ్ కార్యక్రమానికి సహకరించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఏఐ వినియోగాన్ని అమలు స్థాయిలో నేర్పిన ప్రత్యేక కార్యక్రమంగా నిర్వాహకులు తెలిపారు. పాల్గొన్న ఛానల్ పార్ట్?నర్లు రోజువారీ అమలు చేయగల 90 రోజుల యాక్షన్ ప్లాన్?తో కార్యక్రమాన్ని ముగించారు.

# రాయదుర్గంలో భూగర్భ డ్రైనేజీ పనులు పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో నూతనంగా చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిలువకుండా, కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్?కు ఆదేశించినట్లు తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ ముదిరాజ్, సురేష్, దయాకర్, శ్రీశైలం, బ్రహ్మయ్య, దుర్గారామ్, శేఖర్, సుమన్, ప్రకాశ్, ఇందిరా, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 27న ఓసి సంక్షేమ సంఘం చలో ఢిల్లీ

- ఓసీ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి
- ఢిల్లీ జంతర్ మంతర్‌లో ఓసీల మహాదీక్ష
- పోస్టర్ ఆవిష్కరించిన ప్రధాన నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జాతీయ స్థాయిలో ఓసీల స్థితిగతులను అధ్యయనం చేయడానికి ఓసీ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఓసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాచం సత్యనారాయణ గుప్త, గౌరవాధ్యక్షుడు పోచంపల్లి రమణారావులు డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ఓసీ కమిషన్ సాధనకై ఫిబ్రవరి 27న జంతర్ మంతర్ వద్ద చేపట్టే మహాదీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్ ను వారు పలువురు సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి రైతు, పేద కుటుంబాలకు ఫీజు రీయింబర్స్మెంట్ తో కూడిన విద్య, నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాల న్నారు. కులాలకి అతీతంగా విద్యా ఉద్యోగాల్లో ఆర్థికపరమైన రిజర్వేషన్ కల్పించి క్రీమిలేయర్ పద్ధతి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఓసీ అభ్యర్థుల కు అన్ని పోటీ పరీక్షల్లో అర్హత మార్కులు తగ్గించాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ కాల పరిమితిని 5 సంవత్సరాలకు పెంచాలన్నారు. పై డిమాండ్ల సాధనకై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, వెలమ, కమ్మ, మార్వాడి, కులాలతో పాటు భారతదేశంలో ఉన్న పటేల్స్, జాట్లు, గుజ్జర్లు, మార్వాడీలు తదితర ఓసీ సంఘాల సమన్వయంతో దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున గల జంతర్ మంతర్ వద్ద జరగబోయే మహాదీక్షకు తెలుగు రాష్ట్రాల నుండి ఢిల్లీకి ఫిబ్రవరి 25 న హైదరాబాదు నుండి ప్రత్యేక రైలు బయలుదేరుతుందని వారు వెల్లడించారు. ఓసీలంతా పెద్ద ఎత్తున మహా దీక్షకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు సంది తిరుపతి రెడ్డి, కోటి హన్మంత్ రావు, గుర్రం పాపిరెడ్డి, నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, బెల్దే విశ్వం గుప్త, ఎలిమినేటి సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంత ఇల్లు..

# ఎన్‌బీటీ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్



**మొదటి పేజీ తరువాయి :** ఇది ఆమె పదవీ కాలంలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుంది. ఈ హాల్ పెళ్లిళ్లు, మహిళా సంఘాల సమావేశాలు, విద్యార్థుల కార్యక్రమాలకు వేదిక కానుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం, సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఇది 10 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితం. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.10 కోట్లతో అన్ని హంగులతో ఈ ఫంక్షన్ హాల్?ను పూర్తి చేశాం. పదవిలో ఉన్నా లేకున్నా నా ప్రాణం ఉన్నంత వరకు ప్రజా సేవలోనే ఉంటాను." అదేవిధంగా బంజారాహిల్స్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా రూ.10 కోట్లతో సీసీ రోడ్ల పనులు చేపట్టామని మేయర్ వివరించారు. లి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... హైదరాబాద్?లోని బస్తీ ప్రాంతాల్లో ఇంతటి భారీ ఫంక్షన్ హాల్ నిర్మాణం జరగడం ఇదే మొదటిసారి అని కొనియాడారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.... మేయర్, తాను గడిచిన ఐదేళ్లుగా అక్కాచెల్లెళ్లలా కలిసి గ్రేటర్ అభివృద్ధికి కృషి చేశామని, ఈ భవనం ఈ ప్రాంత మహిళలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు: ఈ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ ప్రియాంక మరియు స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో సత్కరించారు.

## గౌలిదొడ్డిలో సాయి కలర్ ల్యాబ్ ఫోటో స్టూడియో ప్రారంభం

### కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ప్రారంభించిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లో రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయి కలర్ ల్యాబ్ ఫోటో స్టూడియో శుక్రవారం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా పాల్గొని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది మన భావాలకు భాష్యం చెప్పే కళ అని పేర్కొన్నారు. యువత సృజనాత్మకతతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



భారత రాష్ట్రసమితి 2026 డైరీని జూబ్లిహిల్స్ నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ చేతుల మీదుగా తీసుకుంటున్న పవనం శివ శంకర్ మాల (బొట్టు శివ) బోరబండ డివిజన్ ఎస్సీ సెల్‌వైస్ ప్రెసిడెంట్
**-అల్లాపూర్, మేజర్‌న్యూస్**

## ఘనంగా శ్రీ అయోధ్య బాలరాముని వార్షికోత్సవాలు




వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం, శ్రీకృష్ణానగర్ డివిజన్ వెంకటగిరిలో వెంకటగిరి యూత్ అండ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ అయోధ్య బాలరాముని రెండవ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్‌రెడ్డి, ప్రముఖ సినీనటి కరాటే కళ్యాణి బాల రామునికి ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు/బీజేపీ సీనియర్ నాయకులు పులి రామ్మోహన్, బరిగెల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, గణేష్, రవిగౌడ్, సందీప్, నాగరాజ్, సర్వేశ్వర్, బీజేపీ మహిళా నాయకురాలు స్వప్న, నాగమణి, హరిణి, కవిత, కుమారి, కల్పన, వీరితోపాటు చిన్నారి రిషిత భరతనాట్యం, కూచిపూడి కార్యక్రమం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు.

## సాయుధ ధీరుడు సుభాష్ చంద్రబోస్

### రవి ప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత స్వాతంత్ర్య సంగ్రామానికి అజరామర సేవలందించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకొని వారాసిగూడా చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పరాక్రమ్ దివస్ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మూడు రోజులపాటు కటక్, మీరట్, కలకత్తా, కోహిమా, ఒడిస్సా, మణిపూర్ తదితర రాష్ట్రాల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరితర మరియు వారసత్వ ప్రదర్శన తదితర కార్యక్రమాలను భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రవిప్రసాద్ గౌడ్ తెలిపారు. యువతలో నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా స్వాతంత్ర్య పోరాటానికి సాయుధ రూపాన్ని ఇచ్చిన ధీరుడు సుభాష్ చంద్రబోస్ అని రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. 1943 డిసెంబర్ 30న అండమాన్-నికోబార్ దీవుల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి భారత స్వాతంత్ర్యాన్ని ప్రపంచానికి గర్వంగా ప్రకటించిన అపూర్వ నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని రవిప్రసాద్ గౌడ్ తెలిపారు. వారి జీవితం, త్యాగం, సంకల్పబలం ప్రతి భారతీయ యువతకు శాశ్వత స్ఫూర్తిదాయకమని రవిప్రసాద్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో నేతాజీ విద్యాలయాల కరస్పాండెంట్ కోట్ల నిరంజన్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొని రూట్ మార్చ్ నిర్వహించగా కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ గిరి, అజయ్ నాయుడు, ఈ.వీ. నరేష్, అంబాల రాజు, సురేందర్, సందీప్, వేణుగోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు, అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

### -కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ భవన్‌కు బయలుదేరిన కార్పొరేటర్ కంది శైలజను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అక్రమ కేసులు, అక్రమ అరెస్టులకు బీఆర్ఎస్ నాయకులు భయపడబోరని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుసగా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. సిట్ వ్యవహారం స్వతంత్ర్య దర్యాప్తు కాదని, ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని విమర్శించారు. సింగరేణి కుంభకోణాన్ని బయటపెట్టిన కారణంగానే కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్ రావులకు నోటీసులు జారీ చేశారని, ఇలాంటి నోటీసులకు భయపడేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# దేవిరెడ్డి మార్నింగ్ వాక్‌కు 38 ఏళ్లు పూర్తి



- దేశంలో ఎక్కడా లేని పార్కులను ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేశా
- ప్రస్తుత ప్రభుత్వం పార్కుల అభివృద్ధిలో శ్రద్ధ చూపడం లేదు
- వనస్థలిపురం పార్కుల పర్యటనలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురంలోని పార్కుల్లో శుక్రవారం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పర్యటించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మార్నింగ్ వాక్ ప్రారంభించి సరిగ్గా 38 సంవత్సరాలు పూర్తై 39 వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం జరిగిందని, గత 38 సంవత్సరాల నుండి నిర్విరామంగా పలు సార్లు మార్నింగ్ వాక్ చేస్తు ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. వనస్థలిపురంలోని బాంబు ట్రీ పార్క్, పోలీస్‌స్టేషన్ః వెనుకాల ఉన్న హెచ్‌ఎమ్‌డిఏ పార్కులో పర్యటించి వాకర్స్‌ను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. బ్యాంబు ట్రీ పార్క్‌లో కొన్ని ఓపెన్‌జిమ్ పరికరాలు విరిగి పోవడం జరిగిందని, అభివృద్ధి పనుల పేరిట కొన్ని నెలలు ఈ పార్కును మూసి వేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వారు మీ సహకారంతో పార్కులో పనులను త్వరితగతిన పూర్తి చేసి వాకర్స్‌కు అందుబాటులో తీసుకువచ్చారని వాకర్స్ ఎమ్మెల్యే కు గుర్తు చే శారు. పార్కులలో అపరిశుభ్రత వాతావరణం ఉందని తెలిపారు. సంబందిత అధికారులతో మాట్లాడి పార్కులో విరిగి పోయిన జిమ్ పరికరాల స్థానంలో నూతన పరికరాలు ఏర్పాటు విషయంలో తగు చర్యలు తీసుకుంటామని, అలాగో యోగా షెడ్డు సమస్య పరిష్కారం, వాచ్ మెన్ ఏర్పాటు విషయంలో తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో అత్యధిక పార్కులు ఏర్పాటు చేసిన ఘనత తమదేనని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పార్కుల అభివృద్ధి విషయంలో తగు శ్రద్ద చూపడం లేదని ఆరోపించారు. అనంతరం పార్కుల్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, బిఆర్ఎస్ నాయకులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, మధు గౌడ్, ఖైసర్, పి.వి. నరసిం హారావు, ఆనంద్‌రాజ్, గడల రాజునాయి, పతంజలి యోగా సాధన సమితి అధ్యక్షులు యాదయ్య, కార్యదర్శి గంగం శివశంకర్, యోగా గురువు శ్రీనివాస్, హెచ్‌ఎమ్‌డిఎ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, యోగా గురువు అల్లాడి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకు చేయూతనిద్దాం - నేతన్నకు భరోసా కల్పిద్దాం

- నాణ్యత - నమ్మకం ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా సొంతం
- ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః హుందాతనానికి, అందానికి పెట్టింది పేరైన చేనత వస్త్రాలను ధరించడం ద్వారా చేనేత రంగానికి చేయూతనివ్వడంతో పాటు నేతన్నలకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) అధ్యక్షులు అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులకు కాలనీల వాసుల నుంచి మంచి స్పందన వస్తుందని వారు పేర్కొన్నారు. మణికొండ షిరిడి సాయినగర్ కాలనీలోని సుందర్‌గార్డెన్‌లో మరి కొద్ది రోజులు మాత్రమే వినియోగదారులకు అందుబాటులో ఉండనున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాలో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన చేనేత వస్త్రాలు, హస్త కళాకృతులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని ఈ అవ కాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫాన్సీ టాప్స్, డిజైనరీ శారీస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొ మ్మలు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా అక్బర్ అలీ, గంగాధర్‌లు తెలిపారు.



## కొండగట్టుకు తరలి వెళ్లిన బిఎన్‌రెడ్డినగర్ టిడిపి నాయకులు

- నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు
- పొగాకు జయరాం ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన టిడిపి శ్రేణులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఐ.టి శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా తెలంగాణ తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జయరాం ఆద్వర్యంలో టిడిపి శ్రేణులు ర్యాలీగా కొండగట్టు అంజనేయ స్వామి ఆలయానికి తరలివెళ్లారు. ర్యాలీలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ దేశం అధ్యక్షుడు, కంటెస్టెడ్ కార్పోరేటర్ గద్దె విజయ్‌నేత సారధ్యంలో పలువురు టిడిపి నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కొండగట్టు ఆంజన్న ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందిగడ్ల అశోక్‌కుమార్‌గౌడ్, మాల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్, రేతినేని వెంకటేశ్వర్‌రావు, నాగరాజు, హుస్సేన్, అవినాష్‌రెడ్డి, ప్రవీణ్, శివ, గోపి తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE M.A.C.T-CUM- XII ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT: AT: SECUNDERABAD**

O.P.No. 766 of 2024

Between :
K.S.V. Harshith ..Petitioner
And
M.Vishal&others … Respondents
To.
2. Gubballa Satish Kumar S/W/o/ Kumari, Aged about Major: Occ: owner of Bolero Bearing No.TS-08-UH-6456, R/o.H.No.07/896/2/P, Subash Nagar, Quthbullapur, Medchaldist, Telangana

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.2) for compensation, and the same is posted for your appearance on 04-02-2026.
You are advised to appear on 04-02-2026 at 10.30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparty.

(BY THE ORDER OF THE COURT)
**E.BALA KRISHNA,**
**V. SHANTHI**
**M.SATHISH KUMAR**
**K.PRASHANTHI**
**E.BHARGAV**
Advocates
# H. No.5-12-186-/8,
Mangapuram,H.B. Colony,
Moula Ali, Hyderabad - 40
Counsel for Petitioner

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR.**

O. S.NO. 734 OF 2025

Between:
Kanakamamidi Yashodha Devi & others ...Plaintiffs
And
1. The Tahasildar Shamshabad Mandal, Ranga Reddy Dist and Others
2.To ALL CONCERNED
...DEFENDANTS

NOTICE

The Plaintiffs had filed the above suit against the Defendants seeking to declare them as the legal heirs of Sri late Kanakamamidi Shankar Reddy who died on 07/07/2025. The Hon'ble Court was pleased to order for publication of this notice to all the concerned to appear in the above suit and the matter is posted to 17/02/2026 at 10.30 a.m. and therefore the suit related interested parties may appear before this Hon'ble Court either personally or through their authorized counsel otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/- **P. AMARNATH REDDY**
Advocate
Office : H.No.23-97/1, Plot No., 70, Street No. 5 Madhuranagar (Colony) Shamshabad (V&M), R.R.dist
Cell: 9849317999.


# మాస్టర్ అథ్లెటిక్స్‌కు విశేష స్పందన

**స్పోర్ట్స్ ప్రోత్సాహకులను సన్మానించిన మర్రి లక్ష్మణ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ అధినేత మర్రి లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో గత ఇరవై సంవత్సరాలుగా మాస్టర్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ తరఫున క్రీడా పోటీలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ క్రీడా కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఇరవై నుంచి ముప్పై జిల్లాల వరకు క్రీడాకారులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరగనున్న మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొనడం విశేషమని అన్నారు. అలాగే మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో మొదటి, రెండో స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకు జాతీయ స్థాయిలో పోటీ పడే అవకాశాలు లభించడం మరింత గర్వకారణమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ క్రీడా పోటీల నిర్వహణకు అనేక మంది వ్యాపారవేత్తలు తమ స్పాన్సర్‌షిప్ ద్వారా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా కూల్ ఎవెరెస్ట్ ఐస్‌క్రీమ్ అధినేత యక్కంటి వెంకటరెడ్డి అందించిన ప్రోత్సాహాన్ని గుర్తించి, మర్రి లక్ష్మణ్ రెడ్డి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆయనను సన్మానించి మెంబర్‌షిప్ షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా యక్కంటి వెంకటరెడ్డి మాట్లాడుతూ, జాతీయ పతాక గౌరవాన్ని, దేశ కీర్తిని ప్రపంచ నలుమూలల చాటే ఇటువంటి క్రీడా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండటం ఎంతో సంతోషకరమని అన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్1లో ఏర్పాటు చేసిన మహానేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఛత్రపతి ధర్మ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కర్ర వేణు గోపాల్ ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం ప్రేమ కుమార్ మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన త్యాగం అసాధారణ నాయకత్వం భారతదేశానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి జై శ్రీ, మూసాపేట కార్పొరేటర్ మహేందర్‌తో పాటు జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, పోలేబోయిన శ్రీనివాస్, గోపి, అనిత గాలి పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు



ఖాజాగూడ,మేజర్ న్యూస్ :శుక్రవారం వసంత పంచమి పర్వదినాన శ్రీ గాయత్రి బ్రాహ్మణ ఐక్య వేదిక మణికొండ వారి ఆధ్వర్యంలో శ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానం,ఖాజాగూడ నందు మణికొండ మరియు ఖజా గూడ ప్రభుత్వ పాఠశాలలలో 10వ తరగతి చదువుతున్న సుమారు 300 మంది విద్యార్థిని విద్యార్థులను వారు పరీక్షలలో ఉత్తర్ణులవ్వడానికి సన్నద్ధం చేసే విధంగా సరస్వతి పూజ జరిపించి వేదాశీర్వచనం గావించి వారికి స్టేషనరీ కిట్ అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో శ్రీ షిర్డీ సాయి దేవస్థానం అధ్యక్షులు బొంత వెంకట నరసింహ మూర్తి గారు, శ్రీ గాయత్రి బ్రాహ్మణ ఐక్య వేదిక పాలకమండలి సభ్యులు ముక్తే శ్వరరావు, సుబ్రహ్మణ్యం, శశికిరణ్ , ఫణీంద్ర, రంజిత్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెదేపా పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఐటి మరియు విద్యా శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ 43వ జన్మదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో తెదేపా సికింద్రాబాద్ శ్రేణులు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూనా, పోల్కంపల్లి అశోక్, పరిటాల విజయకుమార్, కట్ట రాములు, నల్లగుట్ట రాజు, వెంటకస్వామి, మురళి, శషిరేఖ, చందర్ ముదిరాజ్, సరస్వతి, గంగాధర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## సిట్ విచారణ పేరిట రాజకీయ వేధింపులు సతీష్ అరోరా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఫోన్ ట్యాపింగ్ కేసు పేరిట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ కల్వకుంట్ల తారక రామారావు ను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేయాలనే ప్రయత్నాలను కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సిట్ విచారణ పేరుతో జరుగుతున్న చర్యలు పూర్తిగా రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని, ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నాయని ఈ సందర్భంగా ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడిపై అసత్య ఆరోపణలతో కేసులు పెట్టడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించాలనే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఇలాంటి చర్యలతో బీఆర్ఎస్ పార్టీని భయపెట్టలేరని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో రాజేష్ రాయ్, పాతూరు గోపి, భవాని, మోజేష్ పాల్గొన్నారు.

## నేతాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ జనతా నగర్‌లో సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి అందించిన త్యాగం, దేశభక్తి భావన నేటి తరానికి శాశ్వత మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నేతాజీ ఆశయాలను ఆచరణలో పెట్టి, సమాజం మరియు దేశ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

తదనంతరం జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలను వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆత్మీయంగా కలిసి వారి సమస్యలు, అవసరాలు స్థానిక స్థాయి సాధకబాధకాలను వివరంగా తెలుసుకున్నారు.

# తిరుమల కాలనీలో డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని తిరుమల కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ పనులకు కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి శంఖుస్తాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తిరుమల కాలనీలో డ్రైనేజీ సమస్య వల్ల ఎదురవుతున్న ఇబ్బందుల నేపద్యంలో పైప్ లైన్ పనులు చేపట్టామన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రత, నివాస వాతావరణం మెరుగుపడాలనే ఉద్దేశ్యంతో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా పనులు చేపట్టామని తెలిపారు. అనంతరం కాలనీ వాసులు కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ పాశం అశోక్‌గౌడ్, మల్లికార్జుననగర్ కాలనీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షుడు హరీందర్‌రెడ్డి, తిరుమల కాలనీ అధ్యక్షుడు రఘువీరరెడ్డి, కార్యదర్శి కృష్ణమాచారి, జాయింట్ సెక్రటరీ రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో శుక్రవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గాందీనగర్ సంక్షేమ సంఘం భవనంలో సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ మంజూరు అయిందని కార్పోరేటర్ తెలిపారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి కాలనీలో సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్యం పరిశీలించారు. పలు సమస్యలుదృష్టికి రావడంతో అధికారులను సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి తెలిపారు. కాలనీల వాసుల సహకారంతో గాంధీనగర్‌ను మరింత అభివృద్ధి చేసి పరిశుభ్రమైన, స్వచ్ఛ కాలనీగా తీర్చి దిద్దుతానన్నారు. అనంతరం శనివారం జరిగే జాగో భాగ్యనగర్ – చలో బాలాపూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాలనీ వాసులకు కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు విష్ణువర్దన్‌రావు, కార్యదర్శి గంగం ప్రేమ్‌నాథ్, కాలనీ అధ్యక్షుడు సామంతుల మల్లారెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్షులు అప్పారావు, నరసింహారెడ్డి, భరత్‌కుమార్, రాంబాబు, అన్నపూర్ణ, బాలాజీ, అరిఫ్, ప్రేమ్‌రాజ్, శ్రీదేవి, గోవర్ధన్‌గుప్తా, అరవింద్‌గౌడ్, రవీంద్రనాథ్, ఆగయ్య, మస్తాన్, రామారావు, రాధాక్రిష్ణమూర్తి, నాగేశ్వర్‌రావు, బిజెపి నాయకులు రవిశంకర్, సురేష్‌కుమార్, దుర్గాప్రసాద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వారాసిగూడ చౌరస్తా నందు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అందరం కంకణ బద్దులమై దేశం కోసం పనిచేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ తెలిపారు. ఆనాటి స్వతంత్ర ఉద్యమ సమయంలో సుభాష్ చంద్రబోస్ఒక సమావేశంలో మాట్లాడుతూ నాకు మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు ఈ దేశాన్ని ఇస్తాను అని లక్షలాది మందిని సైనికులను తయారు చేసిన ఘనత మన సుభాష్ చంద్రబోస్ దే అని, వారి ఆశయాలను మనందరం పాటించి దేశం కోసం ధర్మం కోసం పనిచేయాలని భరత్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, భాస్కర్‌గిరి, అంబాల రాజేశ్వర రావు, మేకల కీర్తి హర్ష కిరణ్, ఈ.ఎల్. నరేష్, రాజు సాగర్, హనుమంతు ముదిరాజ్, సందీప్ రాజ్, వెంటక చైతన్య, అడ్వకేట్ సురేందర్, తదితరులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి..

### ఫోన్ టాపింగ్ కేసులో కేటీఆర్‌కు సంఘీభావంగా తెలంగాణ భవన్‌కు కూకట్‌పల్లి నేతల ర్యాలీ : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై నమోదైన ఫోన్ టాపింగ్ అక్రమ కేసు విచారణ నేపథ్యంలో ఆయనకు సంఘీభావం ప్రకటిస్తూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలంగాణ భవన్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, ఫోన్ టాపింగ్ కేసు విచారణను ఆసరాగా చేసుకొని ప్రజల దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా కక్షపూరిత రాజకీయాలతో ప్రజలను డైవర్ట్ చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రజలు ఈ విషయాలన్నింటినీ గమనిస్తున్నారని, తగిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, పగుడాల శిరీష బాబురావు, జూపల్లి సత్యనారాయణ, సభియా గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గానికి చెందిన అనేక మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరయ్యారు.

# శ్రీ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో వేంచేసి యున్న శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయములో వసంత పంచమి (శ్రీ పంచమి) పురస్కరించుకొని ఉ.4.30 ని.లకు అమ్మవారికి ప్రత్యేక అభిషేకము, అలంకరణ అనంతరము ఆలయానికి విచ్చేసిన చిన్నారులకు సామూహిక అక్షారాభ్యాస కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సుమారు 800 వందలకు పైగా చిన్నారులకు అక్షర స్వీకార కార్యక్రమము ఆలయ అర్చకుల ద్వారా శస్త్రోక్తంగా చేయించడం జరిగింది. ఆలయానికి విచ్చేసిన చిన్నారులు, తల్లిదండ్రులు, ఇతర భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగినది. భక్తులకు ఉచిత తీర్థ ప్రసాదము, మంచినీళ్ళు అందుబాతులో యుండే విధంగా ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మన్ ధర్మకర్తలు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# మౌలాలిలో మహిళలకు కుట్టుమిషన్‌ల పంపిణీ

### మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : పోతుల వినోద్ యాదవ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు బడి ఉందని ఆ పార్టీ మౌలాలి డివిజన్ అధ్య క్షుడు పోతుల వినోద్ యాదవ్ స్పష్టం చేశా రు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన కుట్టుమిషన్లను ఆయన శుక్రవా రం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సందర్భం గా ఆయన మాట్లాడుతూ, మహిళలు సంక్షే మమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, స్వయం ఉపాధి పథకం ద్వారా, ప్రతి కుటుంబం ఆర్థి కాభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో అర్హులైన పేద ముస్లిం సోదరీమణులకు కాంగ్రెస్ ప్రభు త్వం ఉచితంగా కుట్టుమిషన్ లు అందజే స్తుందన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేర కు, మౌలాలి డివిజన్ కు చెందిన పేద మైనార్టీ మహిళలకు ఈ పథకం ద్వారా కుట్టు మిషన్ల ను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలన్నా రు. మౌలాలి డివిజన్‌లో దరఖాస్తు చేసుకు న్న కొంతమంది లబ్ధిదారులకు తొలి విడుత గా గత మూడు నెలల



క్రితమే. కుట్టు మిషన్ల ను అందజేశామని, మిగిలిన లబ్ధిదారులకు ఈ రోజు ప్రత్యేకంగా కుట్టు మిషన్లను పంపిణీ చేయడం జరిగిందని వినోద్ యాదవ్ తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఆశ, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు యూసుఫ్ బాయ్, సీని యర్ నాయకులు హమీద్, ఫారూఖ్, ఫరీ ద్, మబషీర్, రైముద్దీన్, మైముదాబేగం, ముక్తా ర్, షకీల్, సిద్దిక్, మమ్మద్, ప్రేమ్, అన్వర్, రషీ ద్, షబ్బీర్, షౌఖత్, తనీష్, హనీష్, అశోక్, నాని తదితరులు పాల్గొన్నారు

## టేకులపల్లి రాంచందర్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శ



ఉప్పల్, జనవరి 23(సూర్య మేజర్ న్యూస్):బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కుడు, ఉద్యమకారుడు టేకులపల్లి రాంచందర్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడి డిశ్చార్జ్ అయ్యారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి రాంచందర్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరి స్థితిని అడిగి తెలుసుకుని, త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# వసంత పంచమి వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



ఉప్పల్, జనవరి 23(సూర్య మేజర్ న్యూస్): శుక్రవారం వసంత పంచమి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన శ్రీ సరస్వతి దేవి పూజ కార్యక్రమాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. మల్లాపూర్ బంగీయ సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్ హాల్2లో, అలాగే బాబానగర్ కాలనీలో బీహార్, ఉత్తర్ ప్రదేశ్ వాసులు నిర్వహించిన సరస్వతి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య, విజ్ఞానం, సంస్కృతి పరిరక్షణలో సరస్వతి పూజకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శైలేష్ రెడ్డి, దుల్మిట్టా దయాకర్ రెడ్డి, సూర్యవర్ధన్‌తో పాటు మల్లాపూర్ బంగీయ సంఘం సభ్యులు, బీహార్‌ఉత్తర్ ప్రదేశ్ సమితి నిర్వాహకులు దేబాబ్రత, రాజు రాయ్, మోహపత్ర, భట్టాచార్య, సాధక జన, ప్రదీప్ సాహు, శతృగన్, కబిందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు

### కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



ఉప్పల్, జనవరి 23(సూర్య మేజర్ న్యూస్):నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా నాచారం డివిజన్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అసమాన త్యాగం చేసిన మహనీయుడని, యువతలో దేశభక్తి, ధైర్యం, క్రమశిక్షణను నూరిపోసిన ఆదర్శ నాయకుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాండు గౌడ్, మోహన్ రెడ్డి, రామకృష్ణ, సాయి బాబా, అభిషేక్ సాయి, సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిఅన్నారం డివిజన్ అభివృద్ధికి రూ.80 లక్షల నిధులు మంజూరు

### పనులను వెంటనే ప్రారంభించాలి : కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

సరూర్ నగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జిహెచ్ఎంసి నిధులతో గడ్డిఅన్నారం డివిజన్‌కు మొత్తం రూ .80 లక్షల నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,ఆ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్ ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు డివిజన్‌లోని వివిధ సమస్యలను వివరించిన వినతిపత్రాన్ని ఇంజనీర్ కి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని సాహితి నగర్ కాలనీ కమిటీ హాల్‌కు ఒక అదనపు ఫ్లోర్ నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. కమలా నగర్ కాలనీ పార్క్ వద్ద కమాన్ నిర్మాణం చేపట్టడంతో పాటు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని జిమ్ ఎక్విప్మెంట్స్ ఏర్పాటు చేయాలని, వివేకానంద నగర్ బస్ స్టాప్ నుంచి కృష్ణా నగర్ గ్రేవ్‌యార్డ్ వరకు ఉన్న ఫుట్‌పాత్‌ను తొలగించి, ఆ రోడ్డును సుందరీకరణ చేయాలని సూచించారు.

రూ. 41.00 లక్షలతో చేపట్టే పనులు: మాతా లక్ష్మీ నగర్‌లో షార్ప్ కిడ్స్ స్కూల్ నుండి జోనల్ ఆఫీస్ రోడ్ వరకు బీటీ రోడ్డు రీకార్పెటింగ్నే తాజీ నగర్‌లో డెంటల్ కాలేజ్ రోడ్ నుండి జోనల్ ఆఫీస్ రోడ్ వరకు బీటీ రోడ్డు రీకార్పెటింగ్.రూ. 39.00 లక్షలతో చేపట్టే పనులు : కృష్ణా నగర్‌లో వివిధ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం శ్రీనగర్ కాలనీ జంక్షన్ పరిధిలో పలు ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణం.



ఈ అభివృద్ధి పనుల వల్ల గడ్డిఅన్నారం డివిజన్‌లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయని కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆయన కోరారు.

# ఖేల్ మహోత్సవ్ ప్రారంభం!!



ముషీరాబాఫ్ మేజర్ న్యూస్ :ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025-26 క్రీడా పోటీల్లో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్, గాంధీనగర్ డివిజన్ పోటీలను శుక్రవారం ఘంటసాల గ్రౌండ్స్ లో బిజెపి శ్రేణులు ప్రారంభించారు. వాలీ బాల్,కబ్బడ్డి పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు అధికసంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.

# పులిపాటి రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో నేషనల్ ఓటర్స్ డే సంబరాలు




చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్పుర నియోజకవర్గం, దూద్ బౌలి డివిజన్ లోని శాంతినికేతన్ హై స్కూల్ ప్రాంగణంలో నేషనల్ ఓటర్స్ డే సంబరాలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ నేత పులిపాటి రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్, బహదూర్పుర నియోజకవర్గ అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ( ఏరోప్లేన్ ) శ్రీనివాస్ పాల్గొన్నగా విద్యార్థులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ప్రతి ఏటా జనవరి 25న నేషనల్ ఓటర్స్ డే జరుపుకోటుండగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈనెల 23 తేదీ నుంచి నేషనల్ ఓటర్స్ డే జరుపుకోవాలని సూచించిన మేరకు ఈరోజు శాంతినికేతన్ హైస్కూల్లో బహదూర్పురా నియోజకవర్గ ఎలక్షన్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులతో ఈసీఐ విడుదల చేసిన లోగో పట్టుకొని ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఈ ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ఓటు హక్కు మొదటి అస్త్రం, ఈ ఓటు హక్కుతో నాయకుల తలరాతలు మార్చే శక్తి ఓటర్కి ఉంటుందని, అందుకే ఆనాటి ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆలోచన మేరకు ఓటు హక్కుని 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించారని, దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉండాలని అప్పటి ప్రధాని 18 ఏళ్ల నిండిన యువతకు ఓటు హక్కు ఇచ్చారని వారు గుర్తుచేశారు. అలాగే తొందరలోనే జెహెచ?ంసి కూడా రావడం జరుగుతుంది కాబట్టి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు తమతో పాటు తమ కుటుంబ సభ్యుల ఓటు నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# విద్యార్థులు, యువత అత్యంత శక్తివంతమైన ఆయుధాలు : ప్రసన్న లక్ష్మీ

కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థులు, యువత అత్యంత శక్తివంతమైన ఆయుధాలు, ఎందుకంటే వారు సమాజంలో సానుకూల మార్పును తీసుకురాగలరని ప్రసన్న లక్ష్మీ అన్నారు. శుక్రవారం భాగ్యరధి డిగ్రీ కళాశాలలో డిసిప్లిన్, డిసిషన్, డ్రగ్--ఫ్రీ ఫ్యూచర్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్?గా యూనివర్సిటీ లెవెల్ అండ్ గెస్ట్ ఫాకల్టీగా పని చేస్తున్న ప్రసన్న లక్ష్మీ పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న దుర్వ్యసన సంస్కృతి, అసాంఘిక కార్యకలాపాలను ఎదుర్కొనే బాధ్యత యువతపై ఉందని స్పష్టం చేశారు. మన దేశానికి ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం నేటి యువతేనని, వారు సరైన మార్గంలో నడిస్తే దేశ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అన్నారు. శాంతితో పాటు క్రమశిక్షణను అలవాటు చేసుకోవడం ద్వారానే ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి



చేరుకోగలడని, అదే విజయానికి తొలి మెట్టు అని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక కోసం పి.ఎన్.బి మెట్ లైఫ్ వినూత్న ఆఫర్

pnb MetLife
Milkar life aage badhaein

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత దేశంలోని ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన పిఎన్?బి మెట్?లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వినియోగ దారులకు అనువైన, దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికను అందించే లక్ష్యంతో 'పి.ఎన్.బి మెట్ లైఫ్ డివిడెండ్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్' అనే ఆఫర్?ను యూలిప్ ప్లాన్?లతో పాటు ప్రారంభించినట్లు పి.ఎన్.బి మెట్ లైఫ్ ఎండీ, సీఈఓ సమీర్ బన్సాల్ శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది అధిక డివిడెండ్(లాభాల వాటా) ఇచ్చే కంపెనీలలో పెట్టుబడి పెడుతుందని తెలిపారు. ఆర్థిక వృద్ధిని అందించడం, లక్ష్య ఆధారిత ప్రణాళికకు మద్దతు ఇవ్వడం, దీర్ఘకాలికంగా సంపద సృష్టిని నిర్ధారించడం కోసం ఈ ఫండ్ రూపొందించ బడిందని తెలిపారు. జీవిత బీమా భద్రత, ఈక్విటీ గ్రోత్ అనే శక్తివంతమైన కలయిక ద్వారా కస్టమర్లకు దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను నిర్మించడమే తమ లక్ష్యం అన్నారు. ఆర్థిక ప్రణాళికను సరళంగా, భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచడానికి షేర్ హోల్డర్లకు మంచి ప్రతిఫలాన్ని అందించిన చరిత్ర కలిగిన కంపెనీలపై ఈ ఫండ్ దృష్టి సారిస్తుందని అన్నారు.

# కార్వాన్ శ్రీసరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో
# ఘనంగా వసంత పంచమి ఉత్సవం-చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమం





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కార్వాన్ గిర్మాపల్లి సమీపంలోని కార్వాన్ శాఖ శ్రీసరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం వసంత పంచమి ఉత్సవంతోపాటు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం పాఠశాల ప్రధానాచార్యులు పోల రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ప్రారంభంలో పూర్వ అధ్యక్షులు ఏదుల జయప్రకాష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి,ఉత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి పాఠశాల అధ్యక్షులు చాట్ల వజ్ర లింగం అధ్యక్షత వహించగా, ప్రధాన వక్తగా మమత వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాగ్యనగర్ జిల్లా కార్యదర్శి, సమితి కార్యదర్శి జమాల్పూర్ గంగాధర్,ఉపాధ్యక్షులు ముల్లే రాకేష్,పాఠశాల కార్యదర్శి శ్రీనివాస్ చక్రవర్తులు,కోశాధికారి కాడిగె మురళీధర్రావు,కమిటీ సభ్యులు అప్పల భారతి,హితైషులు రావుల కేశవరావు, తిలక్లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు,విద్యార్థులు, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పురోహితులు భాను శర్మ గారిచే సరస్వతి జ్ఞాన యజ్ఞం,సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంను ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞం కార్యక్రమంకూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త మమత ప్రత్యేకంగా వసంత పంచమి ప్రాముఖ్యత గురించి సభికులందరికి వివరించారు. ఈ సందర్భంగా 51 మంది చిన్నారులకు ప్రత్యేకంగా పురోహితులతో అక్షరాభ్యాసం చేయించారు. సందర్భంగా యజ్ఞ వేదికమీద చాట్ల వజ్రలింగం,పడాల అనంత కృష్ణ,కాడిగె పవన్, రాజ్కుమార్, కార్తీక్,శంకర్, కాడిగె శ్రీనివాస్,సాయిరాజ్ల దంపతులు పూజ కార్యక్రమంలో కూర్చొన్నారు. చివరగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. చివరగా పాఠశాల ప్రధానాచార్యులు పోల రాజేశ్వర్ వందన సమర్పణ గావించి, కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు,పూర్తిగా సహకరించిన వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి,కార్యక్రమాన్ని ముగించారు.

# స్వీట్ షాపులపై పర్యవేక్షణ ఎక్కడ?

## ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలొస్తేనే తనిఖీలన్న విమర్శలు




ఉప్పల్, జనవరి 23 (సూర్య మేజర్ న్యూస్):ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో స్వీట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ముఖ్యంగా ఉప్పల్--రామంతాపూర్ ప్రాంతం ఇందుకు ప్రధాన ఉదాహరణగా నిలుస్తోంది. పిల్లలతో పాటు పెద్దలు అత్యంత ఇష్టపడే మిఠాయిల తయారీలో కొందరు వ్యాపారులు నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా విస్మరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు స్వీట్ల తయారీలో శుభ్రత పాటించకపోవడం, పురుగులు పడిన ముడి పదార్థాలు వినియోగించడం, ఆకర్షణ కోసం హానికరమైన రసాయనాలు కలపడం జరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీస నాణ్యతా ప్రమాణాలు కూడా పాటించకపోవడం బహిరంగ రహస్యంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.తనిఖీలు లేకనే నాణ్యత డొల్ల ఇళ్లలో తయారు చేసుకునే కంటే దుకాణాల్లోనే స్వీట్లు కొనుగోలు చేసే వారి సంఖ్య పెరిగింది. అయితే, ఆహార పదార్థాల దుకాణాలు పెరుగుతున్న మేరకు ఫుడ్ సేఫ్టీ సిబ్బంది సంఖ్య లేకపోవడం, ఉన్నవారు కూడా ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలు వచ్చినప్పుడే తనిఖీలు చేపడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అపరిశుభ్రతే రాజ్యం స్వీట్ షాపుల్లో బూజు, పురుగులు, ఈగలు వాలడం, ఎలుకలు తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. తినే గడువు ముగిసిన స్వీట్లను కూడా తొలగించకుండా విక్రయిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని చెబుతున్నారు. నెలనెలా ఆకస్మిక తనిఖీలు అవసరం వ్యాపారుల్లో మార్పు రావాలంటే సంబంధిత అధికారులు ప్రతి నెలా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలు కాపాడాలంటే ఫుడ్ సేఫ్టీ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా మైసమ్మ దేవాలయంలో శిఖర ప్రతిష్ట



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్నగర్లో మైసమ్మ దేవాలయంలో శిఖర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగలి రాజు, కృష్ణ, శంకర్ గంగపుత్ర, బ్రహ్మ, యాది, శ్రీను, రాజారావు, భాస్కర్, శంకర్, కె.శ్రీను, శ్రీశైలం, వెంకటేష్, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# విద్యతో పాటు విలువలు నేర్పే పాఠశాలలు రావాలి

## నవీన్ యాదవ్



ఎర్రగడ్డ..మేజర్న్యూస్.. చిన్నతనం నుండే పిల్లలకు విద్యతో పాటు మానవ భంధాల విలువలు నేర్పే పాఠశాలు రావడం ఈ యుగంలో ఎంతో అవసరమని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ అభిప్రాయపడ్డారు. శ్రీనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన యూరో కిడ్స్ స్కూల్ను నవీన్ యాదవ్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో పిల్లలకు అవసరమైన సదుపాయాలు, భద్రత అలాగే వారిలో ఉన్న క్రిడా సామర్ధ్యంతో పాటు సృజనాత్మకతను పెంపొందించే విధంగా యూరో కిడ్స్ పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందని నవీన్ యాదవ్ ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అలేఖ్య, అనూష, సిబ్బంది మమత, శ్రీదేవి, యమున, మహేశ్వరీ, విద్యార్థి తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జలమండలిలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

### ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి ఎండి అశోక్ రెడ్డి పిలుపు






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలిలో జాతీయ ఓటరు. దినోత్సవాన్నిజరుపుకొన్నారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ వేడుకలో ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ బోర్డులోని ఉన్నతాధికారులు, ఉద్యోగులతో.. ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిడికి లొంగకుండా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో ప్రాముఖ్యమన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, అర్హత కలిగిన వారందరూ ఓటు హక్కు పొంది దాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, ఆపరేషన్స్ డైరెక్టర్ వినోద్ భార్గవ, సీజీఎంలు, జీఎంలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లో కంటి పరీక్ష శిబిరం

### డ్రైవింగ్ లైసెన్స్ పొందే ముందు కంటి చూపు పరీక్ష ముఖ్యం : జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్




ఎల్బీనగర్, మేజర్ న్యూస్: రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు కార్ ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ లో డ్రైవింగ్ లైసెన్స్ అభ్యర్థుల కోసం ప్రముఖ కంటి వైద్య సంస్థ వాసన్ ఐ కేర్ సహకారంతో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, డ్రైవింగ్ లైసెన్స్ పొందే ముందు కంటి చూపు పరీక్ష ఎంతో ముఖ్యమని ,స్పష్టమైన చూపు ఉంటేనే ప్రమాదాలను నివారించవ చ్చని అన్నారు. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ప్రేరణాత్మక స్పీకర్ ఆకెళ్ల రాఘవేందర్ రోడ్డు భద్రతపై అవగాహన ప్రసంగం చేస్తూ,చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, ముఖ్యంగా వేగ నియంత్రణ, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో ఆర్టిఓ నాగోల్ అమర్ నాథ్, ఆర్టిఏ మలకపేట్ కిష్టయ్య,ఆర్టిఏ సభ్యుడు సురేష్ లాల్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, అనిత, బలరాం, నరేంద్ర పాల్, విష్ణు, గ్యానేశ్వర్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు యర్రంశెట్టి వేణు, ప్రసాద్ మురారి, అభిలాష్ పాల్గొన్నారు. అలాగే వాసన్ ఐ కేర్ వైద్యులు, సిబ్బంది, ఆర్ టి ఏ సిబ్బంది చురుకుగా పాల్గొని డ్రైవింగ్ లైసెన్స్ అభ్యర్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రజారోగ్యంపై కూడా మంచి సందేశం ఇచ్చారు.

# ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి.. సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి

### - బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అండ్ అలైవ్' అవగాహన కార్యక్రమం - హెల్మెట్లు పంపిణీ చేసిన సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి







కూకట్ పల్లి మేజర్ న్యూస్: సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలంటే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కూకట్‌పల్లి రంగదాముని చెరువు వద్ద కూకట్‌పల్లి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవనశైలిలో మార్పులు, సరైన నిద్రలేమి, తొందరగా గమ్యానికి చేరాలనే ఆతృత వల్లే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు.

మానవ ప్రాణం అమూల్యమైనదని, తన ప్రాణంతో పాటు తనపై ఆధారపడి ఉన్న కుటుంబ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపైనా ఉందని గుర్తు చేశారు. "స్టార్ట్ ఎర్లీ గో స్లోలీ రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని ప్రతి వాహనదారుడు ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారికి బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అజయ్ రాయుడు అండ్ ఫ్రెండ్స్, వడ్డేపల్లి కార్తీక్ రావు తదితరులు హెల్మెట్లు పంపిణీ చేశారు. వారి సేవలను సీపీ రమేష్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

"హెల్మెట్ పెడితే జుట్టు ఊడిపోతుందన్న అపోహతో ప్రాణాలనే ప్రమాదంలోకి నెట్టుకోవద్దు. హెల్మెట్ లేకపోతే జుట్టే కాదు ప్రాణాలకే ముప్పు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వాహనదారులను ఆలోచింపజేశాయి.

విద్యార్థులు, యువత అధికంగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. అనంతరం పలువురు వాహనదారులకు స్వయంగా హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ సీపీ వీరన్న, కూకట్‌పల్లి జోన్ డీసీపీ రీతి రాజ్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రత్నకుమార్, కూకట్ పల్లి సిఐ కెవి సుబ్బారావు, కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప, కూకట్ పల్లి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శీను బాబు, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మరో రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన శివాలి

### ఇప్పటివరకు 23 గిన్నిస్ రికార్డులతో పాటు 15 అసిస్ట్, 15 యూనిక్ వరల్డ్ రికార్డులు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ (స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, 2016-2020 బ్యాచ్ - సీఎస్ఈ), ఆమె తల్లిదండ్రులు కవితా జోహ్రి శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి ప్రదర్శన (4,700 కుందేళ్ళు, 3,500 తాబేళ్లు) చేసి మరో రెండు సరికొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించారు. ఈ తాజా విజయంతో, శివాలి మొత్తం 23 గిన్నిస్ వరల్డ్ రికార్డులకు చేరుకుని, మనదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ రికార్డులు కలిగి ఉన్న వ్యక్తిగా నిలిచారు. గతంలో శివాలి 21 గిన్నిస్ రికార్డులు సాధించిన విషయం విదితమే. వాటిలో 1,251 చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, 7,011 క్విల్డ్ పువ్వులు, 2,111 పేపర్ క్విల్డ్ బొమ్మలు, 6,132 ఓరిగారి సిట్రస్ పండ్లు, 6,500 ఓరిగామి గబ్బిలాలు, 6,001 ఓరిగామి తిమింగలాలు, 2,100 పెంగ్విన్లు, 6,132 సిట్రస్ పండ్లు, 6,001 తిమింగలాలు, 2,500 పెంగ్విన్లు, 1,993 మాపుల్ ఆకులు, 6,500 గబ్బిలాలు, 5,500 కార్లు, 3,400 డైనోసార్లు, 1,900 కుక్కలు, 3,400 నెమళ్ళు, 3,200 పందులు, 4,400 చొక్కాలు, 2,200 క్విల్డ్ బొమ్మలు, 3,200 సీల్స్, 3,400 రిబ్బన్ టైలు వంటివి ఉన్నాయి. ఇవేగాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, 15 యూనిక్ వరల్డ్ రికార్డులను కూడా శివాలి సాధించి, తన అసమానమైన సృజనాత్మకత, పట్టుదల, కళ పట్ల మక్కువను ప్రదర్శిస్తోంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు శివాలి అసాధారణ విజయాలను ప్రశంసించి, అభినందనలు తెలిపారు.

# పీఎన్‌జీ జ్యువెలర్స్‌కు రణ్‌బీర్ కపూర్ బ్రాండ్ అంబాసిడర్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : 1832 నుంచి సాగుతున్న సుదీర్ఘ వారసత్వంతో దేశంలోని ప్రముఖ ఆభరణాల సంస్థగా గుర్తింపు పొందిన పీఎన్‌జీ జ్యువెలర్స్, బాలీవుడ్ అగ్ర నటుడు రణ్‌బీర్ కపూర్‌ను తమ కొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. వారసత్వం, విశ్వసనీయత, ఆధునిక ఆకర్షణలను సమన్వయం చేసే వ్యక్తిత్వంతో రణ్‌బీర్ కపూర్‌ను ఎంపిక చేయడం ద్వారా, బ్రాండ్ తన ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినట్లు సంస్థ వెల్లడించింది. మహారాష్ట్రలో స్థాపితమైన పీఎన్‌జీ జ్యువెలర్స్ ప్రస్తుతం దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా తన ఉనికిని విస్తరిస్తోంది. డాక్టర్ సౌరభ్ గాడ్గిల్ నాయకత్వంలో సంస్థ భవిష్యత్ దృష్టితో ముందుకు సాగుతోంది. రణ్‌బీర్ కపూర్‌తో ఏర్పడిన ఈ భాగస్వామ్యం ద్వారా నమ్మకం, శిల్పకళ, తరతరాలుగా కొనసాగుతున్న విలువలు మరింత బలపడతాయని సంస్థ పేర్కొంది. వివిధ వయస్సుల వినియోగదారులను ఆకర్షించే సామర్థ్యం రణ్‌బీర్‌కు ఉండటంతో బ్రాండ్ అభివృద్ధికి ఇది కీలకంగా మారనుంది.

జనవరి 2026 నుంచి అమల్లోకి వచ్చే ఈ భాగస్వామ్యంలో, ప్రచారాలు, ఎండార్స్‌మెంట్లు, బ్రాండ్ ఆధారిత కార్యక్రమాల ద్వారా పీఎన్‌జీ జ్యువెలర్స్ గుర్తింపును జాతీయ స్థాయిలో మరింత పెంచడంపై దృష్టి సారించనున్నారు. ఇది ఏ ప్రత్యేక కలెక్షన్ ప్రారంభానికి సంబంధించినది కాకపోయినా, సంస్థ నేషనల్ రీటైల్ విస్తరణలో దీర్ఘకాలిక వృద్ధి వ్యూహానికి ముఖ్యమైన మైలురాయిగా భావిస్తోంది.ఈ సందర్భంగా రణ్‌బీర్ కపూర్ మాట్లాడుతూ, "తరాల వారసత్వం, నమ్మకం, విలువలపై నిలిచిన బ్రాండ్‌లో భాగమవ్వడం నాకు గర్వకారణం" అని తెలిపారు. అలాగే పీఎన్‌జీ జ్యువెలర్స్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సౌరభ్ గాడ్గిల్ మాట్లాడుతూ, "రణ్‌బీర్ కపూర్ వారసత్వం ఆధునికత సమ్మేళనానికి ప్రతీక. మా బ్రాండ్ విలువలకు ఆయన వ్యక్తిత్వం సరిగ్గా సరిపోతుంది" అని అన్నారు. ఈ భాగస్వామ్యంతో పీఎన్‌జీ జ్యువెలర్స్ సంప్రదాయాన్ని ఆధునిక భారతీయ అభిరుచితో మేళవిస్తూ తన స్థిరమైన నమ్మకాన్ని మరింత బలోపేతం చేయనుంది.

# డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలి

### కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



ఉప్పల్, జనవరి 23(సూర్య మేజర్ న్యూస్):బాబానగర్ నుంచి హనుమాన్ నగర్ వరకు రూ.25 లక్షల వ్యయంతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జలమండలి అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి మాట్లాడుతూ, మురుగునీటి లైన్లు తప్పనిసరిగా కొత్త డ్రైనేజీ లైన్‌లోకే కలపాలని, వర్షపునీటి లైన్లలో కలిపిన డ్రైనేజీ కనెక్షన్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శివ, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, సుజాత, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



వసంత పంచమి చిక్కడపల్లి గ్రంథాలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## మన అస్థిత్వాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి

# జర్నలిస్టులు సిద్ధంగా ఉండాలి

### టి.యు.డబ్ల్యూ.జె అధ్యక్షుడు అల్లం నారాయణ

కొంపల్లి మేజర్ న్యూస్ : అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను మళ్లీ వెనక్కి పోనివ్వబోమని, మన అస్థిత్వాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి జర్నలిస్టులు సిద్ధంగా ఉండాలని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు అల్లం నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ సూరారంలో టిలిప్ హోటల్ హోటల్ లో జరిగిన కుత్బుల్లాపూర్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ యూనియన్ కుత్బుల్లాపూర్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని







నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ జాయింట్ ఫోర్స్ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రదర్శించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి నాయకులకు తెలంగాణలో ఏం పని ఉందని ఆయన ప్రశ్నించారు. మనకు మనదైన సినీ ప్రపంచం, సంస్కృతి ఉన్నాయని, మళ్లీ వచ్చి మాపై రుద్దడమేమిటని మండిపడ్డారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని, ఇక్కడి వనరులపై, సంప్రదాయాలపై ఇతరుల ఆధిపత్యాన్ని సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులం దరూ ఐక్యంగా ఉండి కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడు తూ తెలంగాణ స్వభావాన్ని కోల్పోతే మన ఉనికికే ప్రమా దమని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పార్టీలన్నీ విడిపోయి ఉన్నా, తెలంగాణ కోసం అందరినీ ఏకం చేసిన ఘనత మన ఉద్యమానికి ఉందని గుర్తు చేశారు. తెలంగాణ వనరులను దోచుకున్న వారిని హీరోలుగా పొగడడం, ఎన్టీఆర్ వంటి వారిని ఇక్కడ కీర్తించడం భవిష్యత్తులో పెద్ద ప్రమాదానికి దారితీస్తుందన్నారు. దీనిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. తెలంగాణ చైతన్యాన్ని రగిలించేలా, మన కలలను, సంప్రదాయాలను కాపాడుకోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణకుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ, ఐజేయు కమిటీ సభ్యులురంగు వెంకటేష్ గౌడ్, మేడ్చల్ ఇన్చార్జి బొమ్మ అమరేందర్, జిల్లా అధ్యక్షులు కోలా వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మాంకాల, సీనియర్ జర్నలిస్టులు ముక్కెర్ల లాలయ్య, లింగస్వామి, రామకృష్ణారెడ్డి, సురేందర్, కుత్బుల్లాపూర్ గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు, ప్రధానకార్యదర్శిగా మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, కళ్యాణ్, శోభన్, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో - కన్వీనర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి మాజీ కార్పోరేటర్ పానుగంటి బాబు విరాళం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ జవహర్‌నగర్ శాంతినగర్ (ఫైరింగ్‌కట్ట) లోని శ్రీముత్యాలమ్మ దేవాలయ నిర్మాణానికి శుక్రవారం జవహర్‌నగ ర్ మాజీ కార్పోరేటర్ పానుగంటి బాబు రూ. 21 వేల విరాళం అందజేశారు. ఈవిరాళాన్ని ఆలయ అధ్యక్షులు చంద్రశేఖర్‌కు అందజేసినట్లు పానుగంటి బాబు తెలిపారు. ఆలయాల అభివృద్దికి తన వంతు కృషి చేస్తాన న్నారు. కార్యక్రమంలో బీజేపి అధ్యక్షులు కమల్ , నాయకులు రంగుల శంకర్, అలయ కమిటి సభ్యులు సుంచు సిద్దిరాములు, గోనే చిట్టిబాబు, ఎం చిట్టిబాబు, అంజనేయులు, కొండయ్య, సన్ని, పద్మావతి, శ్రీదేవి, కమామాక్షి, సరస్వతి, శారధ, మంజుల, వసంత, రమాదేవి, పోచమ్మ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పైప్లైన్ పనులు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ ప్రియా కాలనీలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అనంతరం సంబంధించిన లెవల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతవర్ణంలో దర్శనమిచ్చిన ఎల్లమ్మ తల్లి



అమీర్ పేట,మేజర్ న్యూస్:వసంతి పంచమి వేడుకలను బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో భాగంగా అమ్మవారి గర్బాల యాన్ని మల్లెపూలతో అలంకరించారు. పసుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగు గాజులను అమ్మవారికి అలంకరణగా ఉంచారు. అందమైన అలంకరణతో అమ్మవారు భక్తులకు శ్వేతవర్ణంలో దర్శనమిచ్చారు.దేవస్థాన అర్చకులు మాట్లాడుతూ శాంతరూపంలో ఎల్లమ్మ తల్లి భక్తులను అనుగ్రహించారని చెప్పారు.వసంత పంచమి ఎంతో విశేషమైనదిగా తెలిపారు.భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు.

## ప్రధానమంత్రి సంసద్ కేల్ మహోత్సవం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్: ప్రధానమంత్రి సంసద్ కేల్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేలో ఇండియా సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రివర్యులు శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్ నిర్వహించినటువంటి క్రీడల పోటీ కార్యక్రమంలో ఉదయం క్రికెట్ టోర్నమెంట్ మరియు వాలీబాల్ కబడ్డీ కోకో ఈ యొక్క కార్యక్రమం ప్రారంభానికి భారతీయ జనతా పార్టీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ గుండగోని భరత్ గౌడ్ గారు విచ్చేసి కార్యక్రమాన్ని క్రికెట్ టాస్ ఏసి పోటీని ప్రారంభించడం జరిగింది పాల్గొన్న ప్రతి క్రికెట్ జట్టుకు సర్టిఫికెట్ మెమొంటో ఇవ్వడం జరిగింది ప్రతి టీం కి క్రికెట్ కిట్టు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది భారత్ మాతాకీ జై

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన సి.పి.ఐ.సీనియర్ నేత వాసం కుమార్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః "సూర్య" దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను శుక్రవారం కార్వాన్ గిర్మాపల్లిలోని రజక సంఘంవారి శ్రీ ఈదమ్మ దేవాలయంలో సి.పి.ఐ.సీనియర్ నేత వాసం కుమార్ ప్రత్యేకంగా ఆలయ కమిటీ ప్రతినిధులు సీమల జ్ఞానేశ్వర్,సీమల బాబూరావు,రాజేష్,సి. సత్యనారాయణ, శ్యామ్,ఏ. బాబురావు,శ్రీను,మహేష్,కిరణ్,సుమన్‌లతోకల్సి లాంఛనంగా క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసం కుమార్ మాట్లాడుతూ సూర్య దినపత్రిక బి.సి.కుల వృత్తులకు అండగా నిలిచి,కుల వృత్తులవారు అనుభవిస్తున్న సాధక,బాధల గురించి పత్రికలో బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హాయంలో పుంఖాను పుంఖాలుగా కథనాలను ప్రచురించి, కుల వృత్తుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ఎంతో కీలక పాత్రను పోషించిందని ఆయన గుర్తు చేశారు. చేనేత కార్మికుల గురించికూడా ప్రత్యేకంగా కథనాలను ప్రచురించి, చేనేత కార్మికుల ఆదరణను చూరగొన్నది "సూర్య" దినపత్రిక ఒక్కటేనని ఆయన చెప్పారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# రాణి కుముదిని దేవి జయంతి సందర్భంగా విస్తృత సేవా కార్యక్రమాలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు 1960 దశకంలో తొలి మహిళ మేయర్‌గా సేవలందించిన ప్రముఖ విద్యావేత్త, సంఘ సంస్కర్త, నిస్వార్థ రాజకీయవేత్త రాణి కుముదిని దేవి జయంతిని పురస్కరించుకొని శివనంద రిహబిలిటేషన్ హోమ్, రాందేవ్ రావు హాస్పిటల్ కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

వడ్డేపల్లి సంస్థానానికి చెందిన ఆడపడుచుగా, వనపర్తి సంస్థానానికి కోడలుగా గుర్తింపు పొందిన రాణి కుముదిని దేవి అట్టడుగు వర్గాల అభ్యున్నతికై అంకితభావంతో పనిచేశారని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా సమాజం వెలివేసిన కుష్టు వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకొని ఆశ్రయం, వైద్యం అందించిన అపూర్వ మానవతావాదిగా ఆమె సేవలు చిరస్మరణీయమని తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తుల పునరావాసం కోసం శివనంద రిహబిలిటేషన్ హోమ్‌ను స్థాపించడంతో పాటు, అన్ని వర్గాలకు అతి తక్కువ ధరలలో వైద్యం అందించాలనే సంకల్పంతో రాందేవ్ రావు హాస్పిటల్‌ను ఏర్పాటు చేసిన దాతృత్వం విశేషమని అన్నారు. జయంతి కార్యక్రమాల్లో భాగంగా రాందేవ్ రావు హాస్పిటల్‌లో రాణి కుముదిని దేవి చిత్రపటానికి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సులు, పరిపాలనా సిబ్బంది పాల్గొని మేడం చేసిన సేవలను స్మరించుకున్నారు.

అనంతరం శివనంద రిహబిలిటేషన్ హోమ్‌లో ఏర్పాటు చేసిన రాణి కుముదిని దేవి విగ్రహానికి రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి, పృథ్వీరెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి, శివనంద రిహబిలిటేషన్ హోమ్ సీఏఓ డాక్టర్ అనంత్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జస్టిస్ జగన్నాథ రెడ్డి సతీమణి పరిమళ జగన్మోహన్ రెడ్డి పేరుతో ఏర్పాటు చేసిన ఉచిత శివనంద ఫిజియో రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రదీప్ చౌదరి ప్రారంభించారు. పరిమళ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని జయరాం పింగళి, ఊర్మిళ పింగళి, గౌతమ్ పింగళి, సురేఖ పింగళి, విద్యాసాగర్ రావు, దీపిక ఆవిష్కరించారు.

తదుపరి కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో కొత్తగా చేరిన బీఎస్సీ, జీఎన్ఎం విద్యార్థులకు ల్యాంప్ లైటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రతిజ్ఞను మేరీ డేవిడ్ , కాలేజ్ ప్రిన్సిపాల్ అర్చన విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమాల్లో రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు, ఆసుపత్రి నర్సింగ్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 25న ఓం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కూకట్‌పల్లి మేజర్ న్యూస్: కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేటలో ఈనెల 25న ఓం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు అంబటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

అమోర్ ఆసుపత్రి, ఆరాధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మున్సిపల్ సర్కిల్ కార్యాలయం సమీపంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, ఈసీజీ, కంటి, దంత వైద్య పరీక్షలతో పాటు జనరల్ ఫిజీషియన్ వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అంబటి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## బోయిన్‌పల్లి సర్కిల్ డీసీని కలిసిన కార్పొరేటర్ సతీష్ గౌడ్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కొత్తగా ఏర్పాటైన బోయిన్‌పల్లి సర్కిల్‌లో ఫతేనగర్ డివిజన్ భాగమైన నేపథ్యంలో సంబంధిత సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ బోయిన్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ దాకు నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీని సన్మానించారు. అనంతరం డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా పారిశుద్ధ్య లోపాలు, రోడ్ల ఆక్రమణ సమస్యలపై కార్పొరేటర్ డీసీ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ డాక్టర్ దాకు నాయక్ అతి త్వరలో ఫతేనగర్ డివిజన్‌లో పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, కన్నయ్య, నగేష్, భాగయ్య, కృష్ణకుమారి, సురేంద్ర నాయుడు పాల్గొన్నారు.

# యువత సుభాష్ చంద్రబోస్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి: కుమార్ యాదవ్

### పరాక్రమ దివస్ సందర్భంగా చంద్రబోస్ విగ్రహానికి ఘన నివాళులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నేటి యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన పోరాటపటిమ, దేశభక్తిని అలవర్చుకోవాలని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి (పరాక్రమ దివస్)ను పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఉన్న నేతాజీ విగ్రహానికి కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ ఆశయాలను కొనసాగించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ, యువతలో అగ్నిజ్వాలలను రగిలించి భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆజాద్ హిందూ ఫౌజ్ అనే సాయుధ దళాన్ని స్థాపించి బ్రిటిష్ సైన్యాన్ని ఎదుర్కొన్న ధైర్యశాలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. భారతమాతను ఆంగ్లేయుల చెరసాలల నుంచి విముక్తి చేయడానికి ఆయన సాగించిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. జననం తప్ప మరణం లేని మహోన్నత వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని పేర్కొంటూ, యువత ఇలాంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకుని చెడు దారులు విడిచిపెట్టి మంచి మార్గంలో నడవాలని సూచించారు. దేశం పట్ల, ధర్మం పట్ల గౌరవాన్ని పెంపొందించుకుని, దేశహితం కోసం పని చేస్తూ ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, రామరాజు, నాయకులు నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, విష్ణు, సురేష్, ఆంజనేయులు, శ్రీను, నాగార్జున యాదవ్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేపీహెచ్‌బీ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రమ్యా గ్రౌండ్ వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి లోకేష్ కి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడ్‌హాక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ, నారా లోకేష్ యువ నాయకత్వానికి ప్రతీకగా, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, శివ సత్యనారాయణ, జాస్తి రమాదేవి, చిరుమామిళ్ళ ఉమా, సుబ్బారావు, కిషోర్ కేతినేని, కేవీఆర్ చౌదరి, ఆనందరావు, రేఖ, దొరబాబు, గద్దె సురేష్, రవి, సత్తిబాబు, సాయిచంద్, కె.ఆర్.కె. చౌదరి, సరళ తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ వినియోగంతో దేశ ఆర్థిక బలోపేతం



### శ్రీ సరస్వతి శిశుమందిర్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ స్వదేశీ' కార్యక్రమం

కూకట్ పల్లి మేజర్ న్యూస్: రాష్ట్ర స్వయం ఉద్యమం 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ సరస్వతి శిశుమందిర్, ఆల్విన్ కాలనీ పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం "స్వదేశీ సంకల్ప పరుగు" నినాదంతో "రన్ ఫర్ స్వదేశీ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, స్వదేశీ వస్తువుల వినియోగం ద్వారా దేశ ఆర్థిక పరిస్థితి మరింత బలోపేతం అవుతుందని, తద్వారా అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని వివరించారు. అలాగే భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ స్థాయిలో మరింత మెరుగుపడటానికి స్వదేశీ వినియోగం దోహదపడుతుందని పేర్కొన్నారు. విదేశీ వస్తువులను బహిష్కరించి స్వదేశీ వస్తువులను వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఏసీపీ శివరాత్రి దామోదర్ , బీజేపీ రాష్ట్ర నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ , పాఠశాల కార్యదర్శి పుల్ల సత్యనారాయణ హాజరయ్యారు. అతిథులు కలిసి "రన్ ఫర్ స్వదేశీ" ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరాత్రి దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులకు దేశభక్తి ప్రాధాన్యతను వివరించారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తులో మంచి అధికారులుగా, బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చని సూచించారు.

## సీడీ ఆవిష్కరణ !



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ప్రముఖ సినీ నేపథ్య గాయని దీప్తి భోగరాజు పాడిన ఓపిల్లో పటేలమ్మ జానపద గీతాన్ని ముఖ్య అతిథి కె.బి.ఆర్ కన్వెన్షన్ నిర్వాహకులు రాజేందర్ విడుదల చేశారు. ఆత్మీయ అతిథి , ప్రముఖ వ్యాఖ్యాత బుర్రా మోహనకృష్ణ, సంగీత దర్శకులు ఏఫ్రమ్ గారు, గాయని దీప్తి భోగరాజు, నిర్మాతలు సత్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించాలి : వంశీ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు కార్పొరేట్ విద్యతో సమానంగా ర్యాంకులు సాధించాలని వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి అన్నారు.

### 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ

సందయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్.కే.వై ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. బీజేపీ శేర్లింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, సందయ్య మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థులు బాగా చదువుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సేవ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి, దుర్గాప్రసాద్, గోపాల్ రావు, జయశ్రీ, రేపన్ రాజు, వేణు, కర్ణాకర్, కనక చంద్రం, దినేష్, మనోజ్, సందీప్, వరుణ్, రేణుక, సాయి, బ్రహ్మచారి, ప్రవీణ్, శివ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకుడు ఏకాంత్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఏకాంత్ గౌడ్ సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ ఎం. రమేష్ రెడ్డి ఐపీఎస్‌ను శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శాంతి భద్రతలు, ప్రజా భద్రత, ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై సీపీతో ఏకాంత్ గౌడ్ చర్చించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను ఆయన అభినందించారు. సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఐపీఎస్ నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో విద్యార్థులే కీలక శక్తి

### 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ

కూకట్ పల్లి మేజర్ న్యూస్: భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణలో యూనివర్సిటీ విద్యార్థులు ప్రధాన భూమిక పోషించాలని సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీ వివిధ విభాగాల డీన్లు అభిప్రాయపడ్డారు.

విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ఆచార్య డా. వెల్దండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య డా. కోట్ల హనుమంతరావు ఆదేశాల మేరకు 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాచుపల్లి సాయినగర్‌లోని యూనివర్సిటీలో శుక్రవారం వివిధ విభాగాల విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు అమూల్యమైన హక్కని, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా తన పేరు నమోదు చేసుకుని ప్రతి ఎన్నికలో ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో యువత పాత్ర కీలకమని, బాధ్యతాయుతమైన, నైతిక భాగస్వామ్యమే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లలిత కళా పీఠం డీన్ డా. రాధా సారంగపాణి, అకడమిక్ డీన్ డా. వనజ ఉదయ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆది లక్ష్మి, ఫోక్ ఆర్ట్స్ విభాగాధిపతి డా. విజయ్ పాల్ పాతలోత్, డాన్స్ విభాగాధిపతి డా. రత్నశ్రీ పాల్గొని విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.




### జేకే కాలనీలో బాక్స్ డ్రైన్ పనులు చేపట్టాలి: కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జేకే కాలనీలో బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరా రు. గురువారం ఆమె, ఎస్ఎన్‌డీపీ చీఫ్ ఇంజనీర్ నిత్యానందంను తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, జేకే కాలనీలోని ఇంటి నెంబర్ 29-1435/ 9/4 నుండి 29-1383/2/54 ఇంటి నంబర్ వరకు ఉన్న ప్రాంతంలో ప్రతి యేటా వర్షా కాలంలో వరద నీటి ముంపు సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలి పారు. ఈ కాలనీలో బాక్స్ డ్రెయిన్ కోసం తన కృషితో రూ.1 కోటి 32 లక్షల నిధులు మంజూరైనాయని చెప్పా రు. వీలైనంత త్వరగా ఈ పనులు చేపట్టి, వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆమె కోరారు.

# విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్‌ను ప్రారంభించిన నటి ఐశ్వర్య రాజేష్

### జూబ్లిహిల్స్‌లో అభిమానుల సందడి







హైదరాబాద్, మేజర్ న్యూస్: జూబ్లిహిల్స్ రోడ్ నెంబర్ 36లో మెట్రో పిల్లర్ సి1610 వద్ద ఏర్పాటు చేసిన విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ ఫ్లాగ్ షిప్ స్టోర్‌ను దక్షిణాది నటి ఐశ్వర్య రాజేష్ ప్రారంభించారు. స్టోర్ వెలుపల ఆభరణాల కలెక్షన్స్‌ను తిలికిస్తూ, ఆమె కలవడిగా తిరిగారు. జూబ్లిహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ , సీనియర్ నటి కవిత, హాస్య నటుడు బాబు మోహన్, వర్ధమాన నటి పూనమ్ సాహిల్, గోల్డ్ మ్యాన్ దర్గా చిన్న పహిల్వాన్ తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా నటి ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ, గోల్డ్ అండ్ డైమండ్ ఆభరణాలు ఎంతో అద్భుతంగా డిజైన్ చేశారన్నారు. ఇక వెడ్డింగ్ కలెక్షన్‌కు విశిష్ట కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందన్నారు. తాను కూడా లైట్ వెయిట్ డైమండ్ జ్యూవెలరీ అంటే ఎంతో ఇష్టపడతానన్నారు. ఇక విశిష్టలో విభిన్నంగా, సంప్రదాయ శైలిని ఆధునికతతో సమ్మిళితంగా చేసిన డిజైన్లు తనను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. విశిష్ట సీఈఓ, డైరెక్టర్ సిందుజా, మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ “ప్రతి ఆభరణాన్ని అత్యున్నత నైపుణ్యం కలిగిన కారిగులు శ్రద్ధతో డిజైన్ చేసినట్లు వివరించారు. ప్రతి డిజైన్ ఒక ప్రత్యేకతను కలిగి ఉంటుందన్నారు. ప్రారంభం సందర్భంగా వినియోగదారులకు ఆఫర్లు, బహుమతులను అందజేస్తున్నట్లు వివరించారు. గోల్డ్, పోల్కీ జ్యూవేలరీ పై నో వేస్టేజ్ మెకింగ్, లక్ష రూపాయల కొనగోలు పై సిల్వర్, గోల్డ్ కాయిన్స్‌తో పాటు లక్కీ డ్రా ద్వారా లక్షల విలువైన బహుమతులను అందిస్తున్నట్లు వివరించారు.

### సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డిని అభినందించిన పురేందర్ రెడ్డి



**రోడ్డు భద్రత వారోత్సవాల్లో సత్కారం**

కూకట్‌పల్లి మేజర్ న్యూస్: కూకట్‌పల్లిలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డిని రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న పోలీస్ శాఖ చర్యలను అభినందిస్తూ సీపీ రమేష్ రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సైబరాబాద్ పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, జి. ప్రసాద్, రమేష్, కె.వి. రావు, సాయి సతీష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచశీల ఉన్నత పాఠశాలలో గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పంచశీల ఉన్నత పాఠశాలలో గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యకు ప్రతీక అయిన వసంత పంచమిని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే దేశభక్తి, త్యాగానికి ప్రతీక అయిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని కూడా ఈ వేడుకల్లో భాగంగా జరిపారు. నేతాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాసులు, డి. అనిత పాల్గొని విద్యార్థులకు వసంత పంచమి ప్రాముఖ్యతను, విద్య యొక్క విలువను వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్టార్ట్ ఎర్లీ - గో స్లోలీ - రీచ్ సేఫ్లీ : సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్

## ఇంటికి క్షేమంగా చేరడమే 'అరైవ్ అలైవ్' లక్ష్యం







మాదాపూర్,మేజర్ న్యూస్ : మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కూకట్ పల్లి రంగధాముని/ ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. "స్టార్ట్ ఎర్లీ -- గో స్లోలీ -- రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే "అరైవ్ అలైవ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ "అరైవ్ అలైవ్" కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్?బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు.మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన అరైవ్ అలైవ్ సమావేశంలో ఏసీపీ శ్రీధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రఅందరిపై ఉందన్నారు. వాహనదారులు బాధ్యతగా డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. మియాపూర్ లోని విశ్వనాథ్ గార్డెన్ లో మియాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవా ల్లో భాగంగా కూకట్ పల్లి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. కూకట్ పల్లి, మాదాపూర్, దుండిగల్, గండిమైసమ్మ చౌరస్తా, కేపీహెచ్?బీ కాలనీలలో బ్లాక్ స్పాట్?లలో క్షేత్రస్థాయి పరిశీలించామన్నారు. కొండాపూర్ మోటార్ వెహికల్ ఇన్? స్పెక్టర్ శ్రీను బాబు మాట్లాడుతూ, "పాదచారులు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలన్నారు. కొండాపూర్ ఆర్?టీఓ ఇన్?స్పెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ.. వాహనం ఉపయోగించే ముందు, అన్ని అనుమతులు, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవడం ముఖ్యమన్నారు. హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అనేవి తప్పనిసరి ప్రాధాన్యత కావాలన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే మోటార్ ట్రాన్స్ పోర్ట్ నియమాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు అధికారులు వివిధ కార్యక్రమాలు లో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనాల చట్టంలో పొందుపరిచిన రోడ్డు నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తానని, 'ఇతరుల శ్రేయస్సును, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని,రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ నియమాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించనని,ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేందుకు నా వంతు సహకారం అందిస్తానని దృఢసంకల్పంతో ప్రమాణం చేస్తున్నాను'. అని ప్రతిజ్ఞ చేయించారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పాఠశాలల్లో క్విజ్, రంగోలి, వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్లు పంపిణీ, ప్రతిజ్ఞలు, బాధితుల గాథల ద్వారా ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చే వివిధ కార్యక్రమాలు నిర్యాహించారు. 'అరైవ్ అలైవ్' -- ప్రతీ ప్రయాణం సురక్షితంగా ముగియాలనే సంకల్పంతో సైబరాబాద్ పోలీసులు ప్రజలతో కలిసి రహదారి భద్రతకు నిబద్ధథ తో ముందుకు సాగుతున్నారు. హెల్మెట్ ధరించండి, సీట్ బెల్ట్ ధరించండి, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దు, మొబైల్ వాడకండి, జీబ్రా క్రాసింగ్?పై నే రోడ్డు దాటండి -- ఇవే క్షేమంగా ఇంటికి చేరే మార్గాలు.

# 30న ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తాం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ఈనెల 30న ముట్టడిస్తామని తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గుండా యాదగిరి అన్నారు. ఈ మేరకు బషీర్బాక్స్ ప్రెస్ క్లబ్లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఉద్యమకారులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన ఉద్యమకారుల హామీలను నెరవేర్చలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, ప్రభుత్వ అధికారులకు వాగ్దానాలు అమలు చేయాలని పదేపదే దరఖాస్తు చేసినప్పటికీ అమలు కావడం లేదన్నారు. ఉద్యమకారుల పట్ల ముఖ్యమంత్రి, మంత్రివర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. 250 చదరపు గజాల స్థలం, నెలవారి రూ. 30 వేల పెన్షన్, అధికారిక గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ ముట్టడి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, విద్యార్థులు, యువకులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు ప్రఫుల్ రామ్ రెడ్డి, అనిల్ కుమార్, జనార్దన్ రెడ్డి ,జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రాణ రక్షణ కల్పించండి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గత రెండేళ్లుగా తనను చంపేందుకు ప్రయత్నిస్తున్న శైలేందర్ మాటూర్, అతని అనుచరుల భారీ నుండి తనను కాపాడాలంటూ మెదక్ పట్టణానికి చెందిన సీనియర్ అడ్వకేట్ దంతుల అశ్విని కుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. గత మూడు నెలల క్రితం తన సోదరుడు సంతోష్ కుమార్ అత్యంత దారుణంగా హత్యకు గురయ్యాడని తెలిపారు. ప్రస్తుతం తనను సైతం ఈనెల 19న నాంపల్లి 8వ మెట్రోపాలిటన్ కోర్టు వరండాలో శైలేంద్ర , అతని అనుచరులు చంపేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. అదే రోజు దీనిపై బేగం బజార్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ, నేటికీ ఎఫ?ఆర్ నమోదు కాలేదని చెప్పారు. తనను, తన కుటుంబ సభ్యులను ఆస్తుల కోసం చంపేందుకు ప్రయత్నిస్తున్న ఈ ముఠా భారీ నుంచి కాపాడాలని వేడుకున్నారు. తనకు ప్రాణ రక్షణ కల్పించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీకి ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రీడాకారులను అభినందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃమధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్లో ఈనెల 6వ తేదినుంచి 9వ తేదివరకు నిర్వహించిన 14వ జాతీయ డ్రాగన్ బోట్ ఛాంపియన్షిప్లో అద్భుత ప్రతిభను కనబరిచిన బోయిన్పల్లి,హైదరాబాద్లోని ట్రైబల్ వెల్ఫేర్ వాటర్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులను గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరితోకల్సి క్రీడాకారులను ఘనంగా సత్కరించి,అభినందిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యతోపాటు క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ జాతీయ స్థాయి పోటీల్లో అకాడమీకి చెందిన మొత్తం 30 మంది విద్యార్థులు పాల్గొన్నారని,500 మీటర్ల జూనియర్ మిక్స్డ్ విభాగంలో 13 మంది విద్యార్థులు స్వర్ణ పతకాలను సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. 2000 మీటర్ల జూనియర్ మహిళల విభాగంలో 13 మంది,200 మీటర్ల జూనియర్ మహిళల విభాగంలో మరో 13 మంది విద్యార్థులు వెండి పతకాలను సాధించారని,ఈ బృందానికి ఏర్ర భూపాల్ ప్రత్యేక శిక్షణను అందించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో ఇలాంటి విజయాలు సాధించడం రాష్ట్రానికే ఎంతో గర్వకారణమన్నారు. సరైన శిక్షణ,క్రమ శిక్షణ,ప్రభుత్వ ప్రోత్సాహంతో గిరిజన యువత క్రీడల రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోగలదని, భవిష్యత్తులోకూడా ఇలాంటి విజయాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించి రాష్ట్ర మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్రెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారి,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటాజీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో వసంత పంచమి వేడుకలు



రహ్మత్నగర్ , మేజర్ న్యూస్.. వసంత పంచమి సందర్భంగా రహ్మత్నగర్ గ్రంథాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు లైబ్రేరియన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుల తల్లి అయిన సరస్వతిని భక్తితో కొలుస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.

## సందయ్య మెమోరియల్,ఆర్.కే.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## 10వ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : సందయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్.కే.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గం జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల, ఖాజాగూడ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయులచే ప్రత్యేకంగా తయారు చేయించిన స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ శేరిలింగంపల్లి ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా పేద విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్షుడు అనిల్ గౌడ్, కృష్ణ ముదిరాజ్, నరేందర్ ముదిరాజ్, దయాకర్,అమర్, సురేందర్, శ్యామ్ యాదవ్. ఇందిరా, దుర్గా రామ్, పద్మ, అరుణ్, కిషోర్, సుధ, రాజేష్, కిరణ్ ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం నందు ఎన్ ఎస్ ఎస్ కమిటీ ఆధ్వర్యంలో "అగ్ని ప్రమాదాలు -వాటి నివారణ" అంశంపై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. శుక్రవారం అబిడ్స్ చాపల్ రోడ్డు లోని కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఫైర్ స్టేషన్ కు చెందిన ఫైర్ ఆఫీసర్స్ బి ప్రదీప్ కుమార్ , పి బసంత్ వారి టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి ప్రదీప్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించడం కారణంగా అనేకమంది తమ ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. పరిశ్రమలు, ఆఫీసులు, ఆసుపత్రులు, కాలేజీలు, షాపింగ్ మాల్లు మొదలగు ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఫైర్ ఎక్స్టింగ్విషర్ ను ఎలా ఉపయోగించాలో డెమో నిర్వహించి చూపించారు. గ్యాస్ సిలిండర్ నుంచిగ్యాస్ లీకైమంటలులు వచ్చేటప్పుడు ఎలా ఆర్పాలో ప్రత్యక్షంగా చూపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ , కరెస్పాండెంట్ కె కృష్ణారావు , మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు ,



ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎల్ రాజు, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ హెచ్ ఓ డి డా. జి పద్మశ్రీ , ఎన?స?స్ కన్వీనర్ డా. ఆర్ గంగాధర్ , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ , టీచింగ్ నాన్ టీచింగ్ , విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా లాలా గూడ.రైల్వే మిక్స్డ్ హై స్కూల్, వార్షిక దినోత్సవం
### ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

హైదరాబాద్, మేజర్న్యూస్: సౌత్ లాలా గూడలోని రైల్వే మిక్స్?డ్ హై స్కూల్, తన వార్షిక దినోత్సవ వేడుకలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దక్షిణ మధ్య రైల్వే మహిళా సంక్షేమ సంస్థ (ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.డబ్ల్యూ.ఓ) అధ్యక్షురాలు వందన శ్రీవాస్తవ; దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి; హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ; ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.డబ్ల్యూ.ఓ హైదరాబాద్ డివిజన్ అధ్యక్షురాలు ఆశా వర్మ; హైదరాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ కట్టా ఆనంద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రైల్వే మిక్స్?డ్ హై





స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిదంబరం విజయ రాజుతో పాటు సిబ్బంది, విద్యార్థులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రంగురంగుల బ్యాండ్ ప్రదర్శన, ఉత్సాహభరితమైన రంగోలి, అలంకార మెహందీతో ప్రారంభమైంది. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విభాగాల విద్యార్థుల ఉత్సాహభరి తమైన సాంస్కృతిక ప్రదర్శనలు గొప్ప సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించాయి. ప్రేక్షకుల నుండి గట్టిగా చప్పట్లు, భారీ ప్రశంసలతో స్వీకరించబడ్డాయి.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, నేటి విద్యార్థులే భవిష్యత్తులో భారతదేశ బాధ్యతాయుతమైన పౌరులని అన్నారు. నైతిక విలువలు, క్రమశిక్షణ, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలతో విద్యను సమతుల్యం చేయడం ద్వారా మొత్తం శ్రేష్ఠతకు కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఉజ్వల భవిష్యత్తును రూపొందించడానికి పాఠశాల అందించే సౌకర్యాలను గరిష్టంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారుఈ సందర్భంగా, దక్షిణ మధ్యప్రదేశ్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ జ్ఞానం, అభ్యాసం, వృద్ధికి అంకితమైన ' ప్రాంగథ ' లైబ్రరీని ప్రారంభించారు. ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.డబ్ల్యూ.ఓ అధ్యక్షురాలు వందన శ్రీవాస్తవ ' సమిష్టి ' స్పోర్ట్స్ గ్రౌండ్?ను ప్రారంభించారు.ఇది పాఠశాలలోని 800 మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో, జనరల్ మేనేజర్ 2025 ఎస?స?సి టాపర్లు, వివిధ సహ పాఠ్య కార్యకలాపాల విజేతలతో సహా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పూర్వ విద్యార్థులు, దాతలు,

## కొండగట్టు ఆలయ ఈవో ను బదిలీ చేయాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కొండగట్టు ఆలయ నిర్వహణలో విఫలమైన ఈవో శ్రీకాంతరావును బదిలీ చేయాలని దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగుల వెల్ఫేర్ బోర్డు మెంబరు , అర్చక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాందూరి కృష్ణమాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మాట్లాడుతూ, ఈవో గత రెండేళ్లుగా ఆలయ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తూ, ధార్మిక విషయాలలో విఫలమవుతున్నాడని అన్నారు. ఇతని ద్వారా దేవాదాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశాలు ప్రబలంగా ఉన్నాయనీ నొక్కి చెప్పారు. ఈవోను ఆలయం నుంచి వేరే శాఖకు బదిలీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. లేకుంటే తమ జేఏసీ ఆధ్వర్యంలో నిరసనలకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

## చేనేత లబ్దిదారులకు రుణమాఫీ చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్న్యూస్: చేనేత సంఘాల బలోపేతానికి చేనేత కార్మికుల రుణమాఫీ పథకంకింద హైదరాబాద్ జిల్లా యందు ఆదర్శ సొసైటీ,కాటేదాన్ చేనేత లబ్ధిదారులకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా రుణమాఫి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ఇందిరా,ఏ.డి. ఓ. ఏన్. కిషన్ నాయక్,ఆదర్శ సంఘం సొసైటీ సంఘం అధ్యక్షులు పున్న కృష్ణయ్య, సుభద్ర,నరేష్, గోలి లక్ష్మి, డోర్నాల పావనీ తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సన్ షైన్ గ్లోబల్ స్కూల్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం
### సరస్వతీ పూజ, విద్యార్థులకు పలకలు, బలపాల పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్?లో సన్ షైన్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో వసంత పంచమి మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సరస్వతీ పూజలో పాల్గొని, విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. కార్పొరేటర్ రాగం చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణీ చేసి, అక్షరాభ్యాసాన్ని తాము ఒడిలో చిన్నారిని కూర్చోబెట్టి నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుల తల్లి జ్ఞాన స్వరూపిణి శ్రీ సరస్వతి దేవి కరుణాకటాక్షాలతో ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధికా, పురం విష్ణువర్ధన్ రెడ్డి, టీచర్స్ చిన్మయి, ఉషా, వాణి, సరిత, రాధిక, నీరజ, రమాదేవి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు




జీడిమెట్ల మేజర్ న్యూస్ : వసంత పంచమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నందా నగర్?లో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్?లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నూతనంగా పాఠశాలలో చేరే చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ తీగల శ్రీశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ రావు ఆసుపత్రిలో ఘనంగా రాణి కుముదిని దేవి వేడుకలు

## నివాళులర్పించిన వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు





మియాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి లేడీ మేయర్, సంఘ సంస్కర్త రాణి కుముదిని దేవి జయంతిని పురస్కరించుకొని శివనంద రిహాబిలిటేషన్ హోమ్, రాందేవ్ రావు హాస్పిటల్ కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాందేవ్ రావు హాస్పిటల్?లో రాణి కుముదిని దేవి చిత్రపటానికి హాస్పిటల్ ఎండీ డా. కమలాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొని ఆమె చేసిన సేవలను కొనియాడారు. శివనంద రెహబిలిటేషన్ హోమ్?లో రాణి కుముదిని దేవి విగ్రహానికి రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి, పృథ్వీ రెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి , సీఏఓ డా. అనంత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జస్టిస్ జగన్నాథ్ రెడ్డి సతీమణి పరిమళ జగన్మోహన్ రెడ్డి పేరిట ఏర్పాటు చేసిన ఉచిత శివనంద ఫిజియో రిహ్యాబ్ సెంటర్?ను ప్రదీప్ చౌదరి ప్రారంభించారు. వారి చిత్రపటాన్ని జయరాం పింగళి, ఊర్మిళ పింగళి, గౌతమ్ పింగళి, సురేఖ పింగళి, విద్యాసాగర్ రావు, దీపిక ఆవిష్కరించారు. తదుపరి కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్?లో కొత్తగా చేరిన దీ.ాెు, +చీవీ విద్యార్థులకు లాంగ్ లైటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రతిజ్ఞను మేరీ డేవిడ్ , ప్రిన్సిపాల్ అర్చన విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్ , సీఈఓ డా. యోబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ప్రమాణ స్వీకారం










జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజేహెచ్ 143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్ మాజీ కార్పొరేటర్ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బట్ట పాల లక్రృష్ణ నాయకులు సిద్ధన్నోళ సంజీవరెడ్డి, పండుగ వెంకటేష్ ముదిరాజ్, సాదు యాదవ్ సోమ్మన్నగారి శ్రీధర్ రెడ్డి పర్ష శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొని నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్ష కార్యదర్శులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆసిఫ్‌నగర్ మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు శుక్రవారం కార్వాన్ మొఘల్ కా నాలా చౌరస్తాలోని షకీల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ముఖ్య అతిథిగా విచ్చేసి,21 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్‌నగర్ మండల వి.ఆర్.ఓ. కిరణ్‌తోపాటు మజ్లీస్ పార్టీ నేతలు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఎదుట హాజరు అయిన మాజీ మంత్రి కె.టి.రామారావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃపలువురు రాజకీయ పలువురు నాయకుల, వ్యాపారవేత్తల,జర్నలిస్టుల,న్యాయమూర్తులతోపాటు పలువురు ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా,చట్ట విరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్),నిఘా పెట్టారనే విస్తృత ఆరోపణల కేసుకు సంబంధించి పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 243/2024 కేసు ధర్యాప్తులో భాగంగా ప్రత్యేక ధర్యాప్తు బృందం (సిటీ) మాజీ మంత్రి,సిరిసిల్ల ఏమ్మెల్యే కె.టి. రామారావుకు నోటీసు జారీ చేసి,ఈనెల 23వ తేదిన సిట్ ఏదుట హాజరు కావాలని ఆదేశించిందని, అందులో భాగంగా శుక్రవారం ఉదయం 11.00 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ధర్యాప్తు అధికారి ఏదుట మాజీ మంత్రి కె.టి.రామారావు హాజరు అయ్యారని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ధర్యాప్తు అధికారి ఏదుట మాజీ మంత్రి కె.టి.రామారావు హాజరు అయ్యారని, ఆయనను విచారించి, కీలక అంశాలను రాబట్టడంతోపాటు రికార్డులో ఉన్న సాక్ష్యాధారాలతో విశ్లేషిస్తున్నామని,సాక్షులను ఏవరిని సంప్రదించవద్దని,లేదా ఏవరిని ప్రభావితం చేయవద్దని ఆయనకు సూచించడం జరిగిందని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. అవసరమైతే విచారణకు మళ్ళి హాజరుకావల్సి ఉంటుందని, ఈ రోజు మాజీ మంత్రి కె.టి.రామారావు విచారణ కేవలం క్రైమ్ నెం.243/2024కి సంబంధించినది మాత్రమేనని స్పష్టం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఫోన్ ఇంటర్‌సెప్షన్ కేవలం భద్రతా కారనాల దృష్ట్యా మాత్రమే జరిగిందని, ఇందులో ఏలాంటి చట్ట వ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన,తప్పుదోవ పట్టించే సమచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ధర్యాప్తు సంస్థకు ఇటువంటి తప్పుడు కథనాలతో సంబంధంలేదని, ఈ ధర్యాప్తు పూర్తిగా చట్ట ప్రకారం, నిష్పక్షపాతంగా ,వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ధృవీకరించని లేదా తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేయవద్దని ప్రజలను కోరుతున్నట్లు, చట్టబద్ధమైన,అధికారిక మార్గాలద్వారా వెల్లడించిన వాస్తవాలను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ విజ్ఞప్తి చేశారు.



నేతాజీ జయంతి: మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసం రాంనగర్ లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129వ జయంతిని నిర్వహించారు. నేతాజీ స్ఫూర్తి ని బండారు వివరించారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## ఆటో సాయి నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆటో సాయి నగర్ కాలనీలో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్య ఎదుర్కొంటున్నట్లు కాలనీవాసు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారు, సిబ్బందికి సూచన ఇవ్వడంతో డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకు శ్రీధర్ రెడ్డి, మహిళా నాయకురా పార్వతి తదితరు పాల్గొన్నారు.

## సరస్వతి మాత అనుగ్రహంతో వృద్ధిలోకి రావాలి

## కార్పొరేటర్ మేకలర సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: చదువుల తల్లి సరస్వతి మాత కృపాకటాక్షంతో ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకుని మరింత వృద్ధిలోకి రావాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆకాంక్షించారు. శుక్రవారం వసంత పంచమి పురస్కరించుకుని సంతోష్ నగర్ లో గల అంబాభవాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ఆవర ణలో విజయ మేరీ స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలను కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ప్రత్యేక పూజలకు హజరైన కార్పొరేటర్ ను నిర్వాహకులు, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపా రు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మేకల సునీత రాముయాద వ్ మాట్లాడుతూ వసంత పంచమి అంటేనే చదవుల తల్లి సరస్వతి మాత పుట్టినరోజు అన్నారు. అమ్మవారికి ప్రీతి పాత్రమైన ఈ రోజున ఇలాంటి మంచి కార్యక్రమం తలపెట్టిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. సరస్వతి మాతను ప్రతి రోజు పూజిస్తే విద్యార్థులకు ఆ అమ్మ దయతో చదువు బాగా వస్తుందని తెలిపారు. విద్యార్థులు ఇష్ట పడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కిట్టు, కన్నా, రాము, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

## మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీమ్స్ వనస్థలిపురం మహిళా ఏఎస్ఐ జ్యోతి, అరుణ హాజరై పురుషుల నుండి ఇబ్బందికరమైన పరిస్థితు ఎదురైన సమయంలో షీ టీమ్స్ కి చేయవలసిన ఫోన్ నెంబర్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. టి సేఫ్ యాప్ గురించి వివరించారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ ఇందిరా మాట్లాడుతూ విద్యార్థిని పర్సనల్ ఫోటో, వీడియో ఎవరికి పంపించవద్దని చూపించారు. ఆన్లైన్ మోసాలపై 1930 కి ఫిర్యాదు చేయాలని మహిళా సాధికారత విభాగం కన్వీనర్ అపర్ణ చతుర్వేది సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ పర్వీన్, ఆకాంక్ష, కళాశాల విద్యార్థిను తదితరు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు అన్నీ కల్పిస్తాం : కిచ్చెన్న



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 23): ఫ్యూచర్ సిటీ, ఈసిటీ రాకతో శరవేగంగా తుక్కుగూడ, మంకాల్ డివిజన్లు అభివృద్ధి చెందుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పార్టీ కార్యాయలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
ఓఆర్ఆర్ అందుబాటులో ఉండటం వల్ల విల్లాలు, నివాస సముదాయాలు విపరీతంగా పెరిగాయని అందుకు తగ్గట్లు మౌలిక వసతుల ఏర్పాటుకు స్థానిక నాయకులు కృషి చేయాల సూచించారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి: లక్ష్మారెడ్డి

డివిజన్ల వారీగా రిజర్వేషన్లు ఏమొచ్చినా నిలబడే అభ్యర్థులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉండాలని కిచ్చెన్నగారు తెలిపారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకత్వం పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ సహా అనేక సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయని లక్ష్మారెడ్డి తెలిపారు.
విపక్షాల రాద్ధాంతం తిప్పికొట్టండి– సోషల్ మీడియా వారియర్స్ కు రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా ఒక్కటై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. వారి కుట్రలు, ఎన్నికల ఎత్తుగడలను చిత్తు చేయాలని సోషల్ మీడియా వారియర్స్ కు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ

## ఇండ్లను కేటాయించాలి : పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 23) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పరిధిలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని గండిపేట్ మండల్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేసిన బండ్లగూడ జాగిర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదర్ షాకోట్ డివిజన్ 123 పరిధిలోని పిరంచెరువు, హైదర్ షాకోట్, గంధం గూడా, బైరాగిగూడ గ్రామాలలో నివసిస్తున్న ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని తహసిల్దార్ కోరామని వెల్లడించారు . దీంతోపాటు బైరాగి గూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రజా భవనానికి స్థలం కేటాయించాలని కోరామని తెలిపారు . గంధం గూడ గ్రామంలోని శిథిలావస్థకు చేరిన జె ఎన్ యు ఆర్ ఆర్ ఎం ఇండ్లను పునః నిర్మించడానికి కార్యాచరణ చేస్తున్నామని పేర్కొన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు అందజేసిన ఇందిరమ్మ ఇండ్లు నేడు శిథిలావస్థకు చేరాయి. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఆ ఇండ్లకు మరమ్మత్తులు చేయకపోవడం వలన నేడు అవి కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వలన. పేద ప్రజలకు మంచి రోజులు వచ్చాయని . కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ప్రాంతంలోనే నూతనంగా నిర్మాణాలు చేపట్టి. అందులో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో అందజేస్తామని ఉద్ఘాటించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భోగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాప్‌లో చోరీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఓ కిరాణా షాప్ లో చోరీ జరిగిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూర్ గ్రామంలో చోటు చేసుకుంటుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఇష్టకామేశ్వరి ఆలయం దగ్గర తింగిరి మల్లేష్ అనే వ్యక్తి కిరాణా దుకాణాన్ని నడుపుతున్నాడు. రోజులాగే శుక్రవారం ఉదయం మల్లేష్ కొడుకు పవన్ షాపు తెరిచేందుకు వెళ్లాడు. కిటికీ తెరిచి ఉండడం తో అనుమానం వచ్చి చూడగా దుకాణంలోని సామాగ్రి చిందర వందరగా పడింది. తండ్రి కి ఫోన్ చేయగా, వచ్చి చూస్తే సుమారు 78,000 రూపాయ చోరీ జరిగినట్లు గుర్తించారు. సీసీ కెమెరా ఫుటేజ్ ని సెట్ చేయగా ఓ మహిళ దుకాణంలో నుంచి బయటకు వచ్చినట్లు కనిపించింది. మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసు తెలిపారు.

# 27న ఫణిభార్గవ జయంతి!

### జర్నలిస్టులు దీప్తివాజ్‌పేయి, ప్రవీణ్ కలవల కు ప్రతిభాపురస్కారం!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఈనెల 27న సాయంత్రం 5గంటలకు కళానిలయం సంస్థ ఆధ్వర్యంలో ఫణిభార్గవ యాదిలో శీర్షికన జర్నలిస్టు రాయప్రోలు వెంకటరమణ కుమారుడు ఫణిభార్గవ జయంతిని త్యాగరాయగానసభలో నిర్వహించనున్నారు. ప్రముఖ జర్నలిస్టు దీప్తివాజ్‌పేయి, క్రైం రిపోర్టర్ ప్రవీణ్ కలవల కు ప్రతిభాపురస్కారం ప్రదానం చేయనున్నారు. బికాం విద్యార్థులు – యం.రాజేశ్వరి, పి.రక్షిత, సామాజిక కార్యకర్త సాయిబాబలకు ఆర్థిక సహకారాన్ని ప్రదానం చేయనున్నారు. డా.కేవీ రమణాచారి (తెలంగాణ ప్రభుత్వం పూర్వ సలహాదారు), డా.ఏనుగు నర్సింహారెడ్డి ఐఏఎస్(భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్),త్యాగరాయగానసభ అధ్యక్షుడు కళావీఎస్‌జనార్ధన మూర్తి, రసమయి డాక్టర్.ఎంకే రాము,నేటినిజం బైసాదేవదాసు–అతిథులుగా హాజరవుతున్నారు. ప్రవల్లిక, సుష్మా ఉదయ్ మహంతి(నృత్యగురువులు)–శిష్యబృందం నాట్యప్రదర్శన నిర్వహించనున్నారు. శ్యామ్ చే లలితగీతాల ఆలాపన ఉంటుంది. నిర్వాహకులు ఏ.సురేందర్, ఏ.పుష్పలత, జర్నలిస్టు రాయప్రోలు వెంకట రమణ ఓ పత్రికా ప్రకటనలో ఈ వివరాలను తెలిపారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని శుక్రవారం బిజెపి హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు గంగానే శ్రీనివాస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరై సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రారంభ మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, నాయకు శక్తి సింగ్, తిరుమలేష్, సత్యనారాయణ, బీజేవైఎం నాయకు ప్రేమ్, బీజేవైఎం అధ్యక్షు అఖిలేష్, ఉపాధ్యక్షు ప్రణవ్ తదితరు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుక



హయత్ నగర్, మేజర్ న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను హయత్ నగర్ లెక్చరర్స్ కాలనీ కమాన్ వద్ద పార్టీ మనసురాబాద్ డివిజన్ అధ్యక్షుడు దుర్గం మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ తెగు యువత అధికార ప్రతినిధి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి హాజరై తెగుదేశం పార్టీ జెండావిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నేతలకు తినిపించారు. కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు మరాటి బిక్షపతి, ఎల్బీనగర్ నియోజకవర్గం తెగు యువత అధ్యక్షుడు కాటేపాక ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకు నందమూరి శ్రీనివాస్, మల్లికార్జున రావు, సత్యనారాయణ గౌడ్, జనగామ మహేందర్, కుమారి యాదవ్, జై భరత్ రెడ్డి, జనార్ధన్, మోహన్ గౌడ్, విజయ్ గౌడ్, శోభన్ కుమార్ యాదవ్, చిన్న యాదవ్, సుధాకర్ గౌడ్, పిసాటి సందీప్ రెడ్డి, సాహిత్ కొమ్మర్ల, ఉపేందర్, గౌరవ గౌడ్, నూరేషన్, చైతన్య, టిడిపి నాయకు తదితరు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 270 మందికి జైలు శిక్ష-ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డేవీస్ జోయల్


సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో రోడ్డు భద్రతను పెంపొందించడం,ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీసులు నగర వ్యాప్తంగా నిర్వహించిన "డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక ఏన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్"లను నిర్వహించడం జరిగిందని,ఈ తనిఖీలు డిసెంబర్ నెల 24వ తేదినుంచి 31వ తేదివరకు నిర్వహించడం జరిగిందని నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డేవీస్ జోయల్ ఓ ప్రకటనలో తెలిపారు. నగర ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు,కోర్టు విచారణ అనంతరంఈ సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 270 మందిని దోషులుగా నిర్ధారిస్తూ హైదరాబాద్‌లోని గౌరవ న్యాయస్థానాలు తగిన తీర్పు ఇవ్వడంతో, దోషులుగా తేలిన వారికి జైలు శిక్షను విధించి,జైలుకు తరలించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ వ్యక్తులు పనిచేస్తున్న ప్రభుత్వ/ప్రైవేట్ కార్యాలయాల కు,వారు చదువుతున్న విద్యా సంస్థలకు ప్రత్యేకంగా లేఖలు రాసి,వారిపై తగిన చర్యలు తీసుకోవాలనికూడా కోరడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని,
ఇది ప్రజల భద్రతకు పెనుముప్పు కలిగిస్తోందని, ఇటువంటి ఉల్లంఘనలను హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం కఠినంగా పరిగణిస్తోందని, నిందితులకు ఏటువంటి మినహాయింపు లేకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించడం,రోడ్డు క్రమశిక్షణను కాపాడడంకోసం ఈ ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టినట్లు, వాహనాదారులందరూ తమ భద్రతతోపాటు ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని,ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి,ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని నగర జాయింట్ కమీషనర్ కోరారు.

# మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 ఏళ్ళ బాలిక అదృశ్యం



బిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌ః ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఓ 15ఏళ్ళ బాలిక అదృశ్యం అయిన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎస్.ఐ. శృతి తెలిపిన వివరాల ప్రకారం....మంగళ్‌హాట్ జాలి హనుమాన్ ప్రాంతానికి చెందిన ఆషా కూతురు అయిన శణమ్మ (15) ఈనెల 11వ తేదిన ఇంట్లోనుంచి బయటికివెళ్ళి తిరిగి ఇంటికి చేరకపోవడంతో, అదృశ్యం అయిన బాలిక తల్లి నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. కేసును ధర్యాప్తు చేసుకుని,తప్పిపోయిన బాలికకోసం గాలిస్తున్నట్లు ఎస్.ఐ. శృతి తెలిపారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ





కూకట్ పల్లి, మేజర్ న్యూస్: పరాక్రమ్ దివస్ సందర్భంగా భారత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకొని, కూకట్?పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆవిష్కరించారు. అనంతరం పుష్పాంజలి ఘటించి నేతాజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అగ్రగణ్య నాయకుడని అన్నారు. దేశ యువతను సంఘటితం చేసి, ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా స్వాతంత్ర్య సాధనకు సైనిక మార్గంలో పోరాటానికి నాయకత్వం వహించిన వ్యక్తి నేతాజీ అని పేర్కొన్నారు. 1943 డిసెంబర్ 30న అండమాన్-నికోబార్ దీవుల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి భారత స్వాతంత్ర్యాన్ని ప్రకటించిన నేతాజీ ధైర్యం, దేశభక్తికి శాశ్వత చిహ్నమని తెలిపారు. నేతాజీ గారి త్యాగం, సంకల్పం, దేశభక్తి ప్రతి భారతీయుడికి, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన జీవితం, ఆలోచనలను అధ్యయనం చేసి దేశ సేవ పట్ల బాధ్యతను మరింత బలపరుచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత స్వాతంత్ర్య సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి హృదయపూర్వక శ్రద్ధాంజలి, వందనాలు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, బిజెపి రాష్ట్ర నాయకురాలు జయశ్రీ, బిజెపి నాయకులు మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి, గాలి అనిత, కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, నర్రా వేణుగోపాల్, బిజెపి నేతలు ప్రీతం రెడ్డి, కుమార్ యాదవ్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణానగర్?లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

## లక్ష పుష్పార్చనతో పులకించిన కనకదుర్గ సాయిబాబా ఆలయం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణా నగర్ బి-బ్లాక్?లోని శ్రీ కనకదుర్గ శ్రీ సాయిబాబా ఆలయంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించు కుని బుధవారం వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిం చారు.లక్ష పుష్పార్చన - భక్తి పారవశ్యం: ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రంగురంగుల సుగంధ భరితమైన సుమారు లక్ష పుష్పాలతో దేవతామూర్తులకు అర్చన నిర్వహించారు. భక్తుల గోత్రనామాలతో శాస్త్రోక్తంగా జరిగిన ఈ పూజలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.చిన్నారులకు అక్షరాభ్యాసం: వసంత పంచమి రోజున విద్యాభ్యాసం ప్రారంభించడం శుభప్రదమని భావించి, ఆలయ ప్రాంగణంలో అనేకమంది చిన్నారులకు అక్షరాభ్యాసం (విద్యా అభ్యాసన) చేయించారు. అర్చకుల వేదమంత్రాల మధ్య చిన్నారులతో ఓనమాలు దిద్దించి, సరస్వతీ దేవి ఆశీస్సులు అందజేశారు. విద్యార్థులు చదువుల్లో రాణించాలని, జ్ఞానవంతులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.సందడి చేసిన భక్తులు: ఉదయం నుంచే భక్తుల రాకతో ఆలయం కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.

# కేటీఆర్‌కు సంఘీభావంగా తరలిన మల్కాజిగిరి నేతలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో సిట్ అధికారులు నోటీసు జారీ చేసిన నేపథ్యంలో శుక్రవారం విచారణ హాజరైన మాజీ మంత్రి, బీఆర?స్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ డెవ లప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికం టి శ్రీధర్ లు మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన నాయకులతో తరలి వెళ్లి, తెలంగాణ భవన్ లో కలసి తమ సంఘీభావం తెలియ జేశారు. ఇందులో సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, గుత్తి రామచందర్, వంశీ ముదిరాజ్, కేశెట్టి రాములు,రెబ్బ వాసు, శ్రీనివాస్, పవన్, సతీష్, రేవంత్ రెడ్డి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీ కృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో వసంత పంచమి పండుగ సందర్భంగా చిన్నారులకు సామూహికంగా, శాస్త్ర యుక్తంగా అక్షరాభ్యాసం జరుపబడింది. అక్షరాభ్యాస మహోత్సవంలో పాల్గొని చిన్నారుల అక్షరాభ్యాసం అనే మొదటి అడుగు మహా సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రారంభించారు. విశేషంగా బాసరలో అమ్మవారి పాదాల దగ్గర పూజించినటువంటి కుంకుమ, మహా సరస్వతి అమ్మవారి యంత్రము బాసర నుంచి తెప్పించి మీ చిన్నారులకు ఇవ్వడం జరిగింది. ఈ మహోత్సవంలో పాఠశాల ఛైర్మన్ శిరీష శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషా మీనాక్షి పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో పాల్గొన్న చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 129వ జయంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. హిమాయత్ నగర్ లోని సత్యనారాయణరెడ్డి భవన్ లో శుక్రవారం ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు రోషన్ కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాయుధ ప్రతిఘటనకు ప్రతీకగా నిలిచిన విప్లవ నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ప్రాసంగికమని,ఆయన ఆశయాలను ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ టి.సత్య ప్రసాద్,కొండల్ చేపూరి,బిజ్జ శ్రీనివాసులు, పేరబోయిన మహేందర్..రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాలక్రిష్ణ, సల్మాన్ బేగ్,ఎండీ. కుతూబ్,పి. శివ కుమార్, రాజ్ కుమార్, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, శ్రీకాంత్, ఆంజనేయులు, కళ్యాణ్, శేఖర్, వెంకటేష్, భగత్ సింగ్, మధుకర్, మహేష్, అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.